



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం






# ఆదిలాబాద్
## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం 6-1-2026 పేజీ :15




# సోయా రైతుల పట్ల ఎమ్మెల్యే ద్వంద వైఖరి

కాంగ్రెస్తో కలిసి నాటకం ఆడు తున్న ఎమ్మెల్యే
సోయా రైతు సమస్య ను కేంద్రమంత్రి దృష్టికి ఎందుకు తీసుకెళ్లడం లేదు
మాజీ మంత్రి జోగు రామన్న

15



# సమయపాలన గాలికి వదిలేశారు!

చింతల మానేపల్లి మండలంలో సమయపాలన పాట్టించని అధికారులు.....
ఎంపిడిఓ, ఈ జీ ఎస్ కార్యాలయాలు...
ఉద్యోగుల నిర్లక్ష్యంతో ప్రజల సహనం పరీక్ష....
ప్రభుత్వ కార్యాలయాలా... లేక.ప్రయివేట్ భవనలా?.
పట్టించుకోని ఉన్నత అధికారులు..

02

# ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చేయాలి

- ప్రతి ఒక సమస్య పట్ల బాధ్య తయుతంగా వ్యవహరించాలి
- సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదు ల రోజు నిర్వహణ
- 29 ఫిర్యాదులు స్వీకరణ వెంట నే పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

15



# వాంకిడి భూ బాధితుడిని కనికరించని అధికారులు

04

వాంకిడిలో అక్రమ కట్టడి బిల్డింగ్ పై బాధితుడి ఆవేదన కలకలం
భూ బాధితుడికి న్యాయం చేయని అధికారులు
ఈ బాధితుడికి న్యాయమెప్పుడు జరుగునో
వాంకిడి కార్యదర్శి,ఎంపిఓ లపై చర్యలు తీసుకోవాలి
ఫిర్యాదులు కాగితాలకే పరిమితం అని వ్యధ
అక్రమ బిల్డింగ్ కట్టడి, బిల్డింగ్ పై చర్యలు తీసుకోవాలి
కోర్టులో కేసు పెండింగ్ ఉంది:బాధితుడు

# కార్మిక సంక్షేమం, మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పనే లక్ష్యం

- సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్‌ను 10 వేలకు పెంచేందుకు అవిశ్రాంత పోరాటం
- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**మంచిర్యాల, 5, జనవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి కార్మికుల సంక్షేమం, మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పనే తమ లక్ష్యమని, సింగరేణి రిటైర్డ్ కార్మికులకు పెన్షన్‌ను 10 వేలకు పెంచేందుకు అవిశ్రాంత పోరాటం చేస్తానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ హామీ ఇచ్చారు . సెంటనరీ కాలనీలో సింగరేణి రిటైర్డ్ కార్మికులు సోమవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గారు పాల్గొని సన్మానం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి సంస్థను ఒకప్పుడు కాకా వెంకటస్వామి పునఃరక్షించిన విధానమే తనకు స్ఫూర్తిగా మారిందన్నారు. రిటైర్డ్ సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను తాను ప్రత్యక్షంగా తెలుసుకున్నానని, ప్రస్తుతం అందుతున్న అరకొర పెన్షన్ సరిపోవడం లేదని, ఈ నేపథ్యంలో రిటైర్డ్ కార్మికుల పెన్షన్‌ను 10 వేలకు లకు పెంచాలనే డిమాండ్‌ను పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు ఎంపీ తెలిపారు. ఈ అంశంపై అవిశ్రాంతంగా పోరాటం చేస్తూ, తప్పకుండా సాధించి తీరుతానని రిటైర్డ్ కార్మికులకు ఆయన హామీనిచ్చారు. అలాగే సింగరేణి పారిశ్రామిక ప్రాంతాలైన పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. రోడ్లు, రైలు మార్గాల అభివృద్ధి ద్వారా కార్మికుల ప్రయాణాలు సులభతరం చేయాలనే లక్ష్యంతో చేసిన ప్రయత్నాలు ఫలితాలను ఇస్తున్నాయన్నారు.ఈ క్రమంలోనే స్థానిక నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గడచిన పార్లమెంటు సమావేశాల్లో 100 కోట్లతో ఒక సంస్థను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని ఎంపీ వంశీకృష్ణ వెల్లడించారు. ఈ ప్రాంత అభివృద్ధిలో భాగంగా చారిత్రక, పర్యాటక ప్రాముఖ్యత కలిగిన రామగిరి ఖిల్లా అభివృద్ధికి 5 కోట్ల నిధులు మంజూరు కావడం ఆనందకర విషయ మన్నారు. ఇందులో ఇప్పటికే 1.5 కోట్లను అటవీ శాఖకు ఖిల్లా అభివృద్ధి పనుల కోసం అందజేశామని వివరించారు. రానున్న రోజుల్లో రామగిరి ఖిల్లాను ప్రధాన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి, ప్రాంతానికి ఆదాయ వనరులు పెంచడమే లక్ష్యమని తెలిపారు . కాకా వెంకటస్వామి, అలాగే ఎంపీగా వివేక్ సింగరేణి కార్మికుల ఆశీస్సులతో వారి సంక్షేమానికి చేసిన సేవలను స్మరిస్తూ, అదే బాటలో తాను కూడా మీ అందరి ఆశీస్సులతో కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తానని ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు. రిటైర్డ్ కార్మికుల గౌరవం, భద్రత, సంక్షేమమే తన రాజకీయ జీవిత లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన మరోసారి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ కార్మికులు పాల్గొన్నారు .

# మద్రాస్ ఐఐటీని సందర్శించిన స్లేట్ విద్యార్థులు.




**జన్నారం,జనవరి5(ప్రజాజ్యోతి):** కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ మరియు ఐఐటి కాన్పూర్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అమలవుతున్న సాతి కార్యక్రమంలో భాగంగా జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కు చెందిన పదిమంది ప్రతిభావంతమైన విద్యార్థులు ఒక ఉపాధ్యాయుడు మూడు రోజుల శిక్షణ పర్యటనగా ఐఐటి మద్రాస్ ను సందర్శించినట్లు స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ పర్యటనను సాతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణ పర్యటనలో భాగంగా విద్యార్థులు ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్, యు ఏ వి (డ్రోన్స్), సివిల్ ఇంజనీరింగ్ వంటి విభాగాలను సందర్శించి లావా లాంప్, కెమికల్ బల్బ్ వంటి శాస్త్రీయ ప్రయోగాలను ప్రత్యక్షంగా వీక్షించారు. అలాగే క్రయోజనిక్ టెక్నాలజీ సి ఎం ఎస్ టెక్నాలజీ వంటి, ఆధునిక సాంకేతిక రంగాలపై నిపుణుల ద్వారా అవగాహన పొందారు. ఐఐటీ మద్రాసులో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులతో పరస్పర సంభాషణ జరిపి జేఈఈ వంటి పోటీ పరీక్షలకు అవసరమైన సిద్ధతా విధానాలు క్రమశిక్షణ విద్యా ప్రయాణం గురించి సమాచారాన్ని పొందినట్లు తెలిపారు. అనంతరం చెన్నైలోనే గజేంద్ర సర్కిల్ కేవి గ్రౌండ్లో నిర్వహించిన శాస్త్ర సాంకేతిక ఎక్స్పోను సందర్శించి ఐఐటీ మద్రాస్, భారత నౌక దళం, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ ప్రదర్శించిన ఆధునిక సాంకేతిక నమూనాలను తిలకించారు. ఈ సందర్భంగా సాతి కార్యనిర్వాహకుడు ఈశాంత్ దుబే మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ పర్యటనలు విద్యార్థుల్లో దాగి ఉన్న సామర్థ్యాన్ని వెలికి తీసి ఐఐటి మద్రాస్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలపై విశ్వాసాన్ని పెంచుతాయని భవిష్యత్తు లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకునేందుకు ఇలాంటివి దోహదపడతాయని అన్నారు. ఇటువంటి అపూర్వ అవకాశాన్ని కల్పించిన సాతి కార్యక్రమానికి స్లేట్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు

# ప్రజాజ్యోతి కథనానికి స్పందించిన డిఎంహెచ్ఓ

**మంచిర్యాలరూరల్ జనవరి05(ప్రజాజ్యోతి):**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఎస్.అనిత ప్రజాజ్యోతి పత్రికలో శనివారంc కోతలతో అతివల ఆరోగ్యానికి ముప్పుc కథనానికి స్పందించి నేడు మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.పాలియేటివ్ కేర్, హెల్ప్‌డెస్క్, నియోనేటల్ కేర్, కీమోథెరపీ కేంద్రాలను పరిశీలించి వైద్య సేవలపై ఆరా తీశారు.గర్భిణీ లకు,రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. పాలియేటివ్ కేర్ ద్వారా అందుతున్న సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా మాస్ మీడియా అధికారిని ఆదేశించారు. హెల్ప్‌డెస్క్ ద్వారా 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, గర్భిణీలు, బాలింతలకు సమన్వయంతో సేవలు అందించాలని సూచించారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తూ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. శ్రీనివాస్‌తో పాటు వైద్య, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# రెండు గుంటల నివాస యోగ్యమైన స్థలం ఇవ్వాలని

- ప్రతి కార్మికుడికి 50 లక్షల ఆర్థిక పరిహారం చెల్లించాలని
- రిలే నిరాహార దీక్షలు చేపట్టిన ఎంసీసీ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు

**మంచిర్యాల, 5, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా లోని మంచిర్యాల సిమెంట్ కంపెనీ (ఎంసీసీ) అకాల తొలగింపు అలాగే కార్మికులకు సర్వీస్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎంసీసీ గెట్ ముందు సోమవారం నుంచి రిలే నిరాహార దీక్షలను కార్మికులు, వారి కుటుంబ సభ్యులు చేపట్టారు . మంచిగా నడుస్తున్న కంపెనీని కావాలని బంద్ చేసి భూమిని అమ్ముకునేందుకని ఆరోపిస్తూ కూడా ఎంసిసి సిమెంట్ కంపెనీ కార్మికులు ఆందోళన బాట పట్టారు. కష్టపడి పనిచేస్తున్న కార్మికులను బలవంతంగా విధుల నుంచి తొలగించి లాభాలు లేవని, అప్పుల ఊబిలోకి నెట్టి కంపెనీ భూములను అమ్ముకునేందుకు యాజమాన్యం కుట్రలు చేస్తుందనికార్మికులు ఆరోపించారు. కంపెనీ నడపక పోతే పోనీ తమకు రావాల్సిన సర్వీస్ బెనిఫిట్స్ చెల్లించాలనీ డిమాండ్ చేశారు . తమ డిమాండ్లతో కూడిన ప్లే కార్డు చేపట్టి న్యాయం కావాలని నినాదాలు చేశారు.కార్మికులు, వారి కుటుంబ సభ్యులు కలిసి ఈ దీక్షల్లో పాల్గొన్నారు, కంపెని ఈ–వేలం ప్రక్రియను విరమించుకోవాలని ,తొలగించబడిన ప్రతి కార్మికుడికి 50 లక్షల ఆర్థిక పరిహారం చెల్లించాలని, రెండు గుంటల నివాస యోగ్యమైన స్థలం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమకు న్యాయం జరిగే వరకు ఎంసీసీ కంపెనీ లోకి ఎవరిని అడుగు పెట్టనివ్వమని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# మంచిర్యాల నియోజకవర్గం లో 5 మండలాలకు టిఆర్పి పార్టీ అధ్యక్ష, కార్యదర్శుల నియామకం

- మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ




**మంచిర్యాల, 5, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా మంచిర్యాల నియోజకవర్గం లోని 5 మండలాలకు అధ్యక్ష కార్యదర్శుల నియామకాన్ని జిల్లా సహాయక కార్యదర్శి పదాల శివతేజ ప్రకటించారు తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆదేశానుసారంగా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ కొమ్ముల ప్రవీణ్ సూచన మేరకు, మంచిర్యాల నియోజకవర్గం లోని 5మండలాలకు అధ్యక్ష, కార్యద ర్శులను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ తెలిపారు. ఈ బాధ్యతల్లో నియమించబడినవారు పార్టీ నిర్మాణానికి కృషిచేయాలని, గ్రామ, మండల ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధ్యక్షులు మహేష్ వర్మ సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ...పార్టీ సిద్ధాంతాలను, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. నూతన సంవత్సరంలో నూతన రాజకీయాలకు శ్రీకారం చుట్టాలని ప్రతిఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నియామక ఉత్తర్వుల వివరాల ప్రకారం.. నస్పూర్ మండల అధ్యక్షులుగా బూర రవీందర్, ప్రధాన కార్యదర్శిగా గణవేణి నాగేష్, హాజీపూర్ మండల అధ్యక్షులుగా చిద్రాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తిప్పని సుధీర్, లక్షెట్టిపేట మండల అధ్యక్షులుగా తోట రాకేష్, ప్రధాన కార్యదర్శిగా పెందం రాజశేఖర్, దండపెల్లి మండల అధ్యక్షులుగా బాకం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా నక్క మధు, జన్నారం మండల అధ్యక్షులుగా బియ్యాల అంజయ్య, ప్రధాన కార్యదర్శి గా ముత్తునూరి శ్రీనివాస్ లను జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ నియమించగా సహాయ కార్యదర్శి ప్రకటించారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు అయిన తర్వాతనే మునిసిపల్,కార్పొరేషన్ ఎన్నికలను ప్రభుత్వం నిర్వహించాలి

పద్మశాలి సంఘం నాయకుడు గజెల్లి వెంకటయ్య నిరసన దీక్ష

**మంచిర్యాల, 5, జనవరి ( ప్రజా జ్యోతి ):** 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు అయిన తర్వాతనే మునిసిపల్,కార్పొరేషన్ ఎన్నికలను ప్రభుత్వం నిర్వహించాలి పద్మశాలి సంఘం తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు బీసీ సంఘాల జిల్లా నాయకుడు గజెల్లి వెంకటయ్య డిమాండ్ చేశారు .మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మునిసిపల్ కార్పొరేషన్ పార్కులో మంచిర్యాల జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి అలాగే బిసి సంఘం ఆధ్వర్యంలో 42 శాతం బిసి రిజర్వేషన్ల అమలు అయిన తర్వాతనే తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించాలని ప్రధాన డిమాండ్ తో పద్మశాలి సంఘం తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు బీసీ సంఘాల జిల్లా నాయకుడు గజెల్లి వెంకటయ్య స్మారం నిరసన దీక్ష చేపట్టారు . ఈ సందర్భంగా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ, ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే వెనుకబడిన తరగతులకు బీసీలకు స్థానిక సంస్థలలో విద్యా ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించి ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానాలు చేసినదని అన్నారు . బీసీల ఓట్లతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం న్యాయస్థానాల బూచి చూపించి కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని బీసీలను మోసం కాంగ్రెస్ పార్టీ చేసిందని అన్నారు . కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు మంగళం పాడి బిసి రిజర్వేషన్లను కేవలం 17 శాతానికి తగ్గించి గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించి బీసీలను



రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు కాకుండా చేసి కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీ సమావేశాల ముందే తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలకు చెందిన అఖిలపక్షాలను భారత ప్రధానమంత్రి గౌరవ శ్రీ నరేంద్ర మోదీ వద్దకు అఖిలపక్షాలను తీసుళ్లి రాష్ట్రంలో మెజార్టీ ప్రజలైన బీసీల రాజకీయ ఆర్థిక , సామాజిక పరిస్థితులను వివరించి బీసీలకు 42 శాతం స్థానిక సంస్థలలో చట్టసభల్లో విద్య , ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లను భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చే విధంగా ప్రధానమంత్రిని మెప్పించి ఒప్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు . బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల తోనే మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీసీ సంఘాలుగా డిమాండ్ చేస్తున్నామన్నారు. గతంలో పది సంవత్సరాలు అధికారం చేపట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తే బీసీల ఓట్లతోటి బుద్ధి చెప్పి అధికారాన్ని దింపిన విషయాన్ని గౌరవ కాంగ్రెస్ పెద్దలు మర్చిపోకూడదని, 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు అయిన తర్వాతనే మునిసిపల్, కార్పొరేషన్ ఎన్నికలను ప్రభుత్వం నిర్వహించాలని మరోమారు అయన విజ్ఞప్తి చేశారు.

# దళారులు, బడా వ్యాపారస్తులు, ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారు...కాపాడగలరు

సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు

ఉప జిల్లా పాలనాధికారికి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతి పత్రం

**మంచిర్యాల, 5, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ విషయం లో దళారులు, బడా వ్యాపారస్తులు, ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని, కాపాడగలరని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు కోరారు . ఈ మేరకు సోమవారం ఉప జిల్లా పాలనాధికారికి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు.ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ, బెల్లంపల్లి పట్టణం లోని ఇంటిగ్రేటెడ్ స్కూలుకు అన్నిటికీ అనుకూలంగా నాలుగు వరుసల జాతీయ రహదారిని ఆనుకొని, కన్నాల గ్రామపంచాయతీ సమీపంలో ఉన్న సర్వే నంబర్ లైన 60,112,142,143,144 లలో వందల ఎకరాల ప్రభుత్వ భూమి కలవని, రియల్ ఎస్టేట్ భూమాఫియా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆయా పార్టీలలో చేరి, కబ్జాలు చేసే దళారులు, బడా వ్యాపారస్తులు, ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని తెలిపారు. ఈ స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఏర్పాటు చేయకుండా శాంతి ఖని, 85,డీప్,65,డీప్, సింగరేణి భూమిని కేటాయించారని తెలిపారు. పదుల ఏళ్ల తరబడి నడుస్తున్న శాంతిఖని గని లాంగ్ వాల్ మైన్, ఓపెన్ కాస్ట్ విస్తీర్ణ కోసం ప్రయత్ని స్తున్నదని, ప్రజాభిప్రాయ సేకరణ కూడా చేసిందని . ఈ విషయం విని శాంతిఖని గని ఏరియాలో కూడా చోటమోటా నాయకులు భూములు కబ్జా చేస్తూ చిన్నచిన్న గదులు నిర్మించి మున్సిపల్ నెంబర్లు కూడా తీసుకొని విక్రయిస్తున్నారని, ఈ భూముల ఖబ్జాను సింగరేణి యాజమాన్యం కానీ, ప్రభుత్వ రెవెన్యూ యంత్రాంగం కానీ, మున్సిపల్ అధికారులు గాని పట్టించుకోవడం లేదని ,ఇది శోచనీయమని అన్నారు. కోట్ల విలువ చేసే భూములు కబ్జా అవుతున్న మూగ, చెవిటి, గుడ్డి వాళ్ళలా ప్రభుత్వ అధికారుల పనితీరు ఉండగా మరోవైపు అభివృద్ధి పేరుతో



రోడ్ల విస్తీర్ణ పేరుతో చిరు వ్యాపారస్తులు రోజు రూపాయి, రూపాయి కూడా గట్టి కుటుంబాలు అతి కష్టం తమ కుటుంబాలను పోషించుకుంటున్నాయన్నారు. అలాంటి చిరు వ్యాపారులను విధ్వంసం చేసి, అభివృద్ధి అంటున్నారని అన్నారు. సింగరేణి లక్షల కోట్లు లాభాలను అర్జించిందని కానీ ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని, అభివృద్ధి పేరుతో రోడ్ల విస్తరించి ఉన్న ఉపాధి కూడగొట్టి అభివృద్ధి అంటే ఎలా, అభివృద్ధి అంటే పదిమందికి ఉపాధి కల్పించాలని, విధ్వంసం అభివృద్ధి కాదన్నారు. కావున ఈ అన్ని విషయాలలో పట్ల కులంకశంగా పరిశీలించి, విచారించి తగు చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని, కబ్జాదారుల పట్ల కఠినంగా వ్యవహరించాలని, ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని 363, జాతీయ రహదారి ని ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిలో కేటాయించి నిర్మించాలని, అలాగే ఎర్రకుంట చెరువు పునరుద్ధరణ పనులను పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని,కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు సంబంధిత అధికారులను, నియోజకవర్గ శాసనసభ్యులకు విజ్ఞప్తి చేశారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. మణి రామ్ సింగ్, ఇఫ్టూ రాష్ట్ర కార్యదర్శి ఎండి. చాంద్ పాషా, సింగరేణి గని కార్మిక సంఘంరాష్ట్ర నాయకులు అంబాల మహేందర్, బొల్లు మల్లయ్య పట్టణ అధ్యక్షులు, గైన తిరుపతి, అసంఘటిత కార్మిక సంఘం బెల్లంపల్లి ఏరియా అధ్యక్షులు కే శంకర్, సునీత, తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ రహిత గ్రామం తీర్మానం

**జైపూర్: జనవరి 5 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండలం ఇందారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గం తొలి సాధారణ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి సర్పంచ్ మహమ్మద్ ఫయాజ్ అధ్యక్షత వహించారు. సమావేశంలో గ్రామపంచాయతీకి సంబంధించిన ఆదాయం వ్యయాల వివరాలను సభ్యులకు తెలియజేశారు. గత రెండేళ్లుగా ప్రత్యేక అధికారి పాలనలో పెండింగ్లో ఉన్న బిల్లుల పంపిణీపై చర్చించి, వాటికి ఆమోదం తెలుపుతూ తీర్మానం చేశారు.అలాగే గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా అభివృద్ధి చేయాలని పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సమావేశంలో పలువురు వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సుమన్ పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**మంచిర్యాల ప్రతినిధి జనవరి 5, ప్రజా జ్యోతి :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణం రామ్ నగర్ కు చెందిన కోమాకుల పోచమ్మ తనకు లక్షెట్టిపేట మండలం ఉత్కూర్ చౌరస్తా శివారులో గల భూమిని కొందరు అక్రమంగా తీసుకున్నారని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన తిప్పని అనిత తాను రిజిస్ట్రేషన్ దస్తావేజు ద్వారా కొనుగోలు చేసిన భూమిని తన పేరిట రెవెన్యూ రికార్డులలో జమాబంది చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన నాయిని లక్ష్మ గ్రామపంచాయతీ రోడ్డు నుండి తన ఇంటికి రాకపోకలు సాగించేందుకు గల త్రోవను ఉద్దేశం పూర్వకంగా మూసివేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం ఎన్.టి.ఆర్. నగర్ కు చెందిన చింతల లక్ష్మ తన భర్త చనిపోయారని, ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ ప్రమాదంలో తన కుమారుడు సైతం మృతి చెందినందున, తనకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హైటెక్ సిటీ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంచిర్యాల పట్టణంలోని 29వ వార్డు లో విద్యుత్ దీపాలు, ఓపెన్ జిమ్ పరికరాల మరమ్మత్తులు, గ్రీన్ మ్యాట్ ఏర్పాటు, మూత్రశాలలు ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# వాంకిడి భూ బాధితుడిని కనికరించని అధికారులు

**ఆసిఫాబాద్, జనవరి 05 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలానికి చెందిన భూ బాధితుడి ఆవేదన మండలంలో పలువురిని కలచి వేస్తుంది.న్యాయం జరగడం లేదని ప్రాధేయపడిన మాటల సన్నివేశం బాధేస్తుంది. కోర్టు వివాదంలో ఉన్న సర్వే నెం117లోని భూమిలో అక్రమ నిర్మాణం చేసి ఉన్న ఇంటి నిర్మాణానికి తేదీ 13/11/25న బిల్డింగ్ పర్మిషన్ ఇచ్చిన కార్యదర్శి, ఎంపివో పై చర్య తీసుకుని బిల్డింగ్ పర్మిషన్ రద్దు చేయాలని వాంకిడి మండల కేంద్రానికి చెందిన భూ బాధితుడు దుర్గం తిరుపతి కోరారు.ఈ సందర్భంగా మీడియా తో ఆయన మాట్లాడుతూ.. దుర్గం బిఖ్య, ధావు పేరుపై వాంకిడి శివారు నందు సర్వే నెం117 విస్తీర్ణం 52ఐ60 ఫీట్ల స్థలం కలదు అన్నారు.ఇట్టి స్థలాన్ని రామగిరి గోవర్ధన్ అనే వ్యక్తి ఫోర్జరీ,నకిలీ వేలిముద్రలతో ఆక్రమించారని ఆరోపించారు. ఇట్టి స్థలాన్ని అక్రమ చేయగా అక్రమన సంబంధికులైన రామగిరి గోవర్ధన్, మదిశెట్టి మమత, వనపర్తి యాదవ్ లపై నా తల్లి దుర్గం రాజుబాయి ఎూ నెం 40/21 కోర్టులో కేసు వేసినది. కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా యాదవ్ అనే వ్యక్తి 14/3/24.న ఆకుల చంద్రశేఖర్ అనే వ్యక్తికి విక్రయించి దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేయించానారని ఆరోపించారు. ఆకుల చంద్రశేఖర్ రిజిస్ట్రేషన్ తో +౦1 భవన నిర్మాణానికి అనుమతి కొరకు వాంకిడి గ్రామపంచాయతీ కార్యదర్శి శివ కుమార్ కి దరఖాస్తు చేయగా వాంకిడి గ్రామపంచాయతీ కార్యదర్శి శివకుమార్ ఆన్లైన్ నెంబర్ (102/దీూ/ఈూజౌ/2024) తేదీ 03/8/2024న ఎవరికైనా అభ్యంతరాలువుంటే వ్యక్తం చేయవచ్చని నోటీసు బోర్డుపై నోటీసు పెట్టగా తేదీ 17/8/2024న నా తమ్ముడు దుర్గం సికిందర్ అభ్యంతరం వ్యక్తం చేయగా 19/092024న గ్రామపంచాయతీ కార్యదర్శి శివకుమార్ అభ్యంతరం నిరూపణ కొరకు మీవద్ద ఎటువంటి ఆధారాలుఉన్న గ్రామపంచాయతీకి ఇవ్వాలని నోటీసు పంపగా తేదీ 23/09/2024న నా తల్లి రాజుబాయి భూమికి సంబంధించిన పత్రాలు గ్రామపంచాయతీ కార్యదర్శికి ఇవ్వడం జరిగిందన్నా రు.అభ్యంతరం వ్యక్తం చేయగా ఆకుల చంద్రశేఖర్ కి +౦1 భవన నిర్మాణ అనుమతి ఇవ్వలేదు తిరిగి 22/07/2025న ఆర్టీఐ ద్వారా +౦1 భవన నిర్మాణానికి గ్రామపంచాయతీ అనుమతి ఇచ్చిందా తేదీ అని కోరగా గ్రామపంచాయతీ కార్యదర్శి పర్మిషన్ ఇవ్వలేదు అని సమాచారం ఇచ్చినారని పేర్కొన్నారు.ఆకుల చంద్రశేఖర్ పర్మిషన్ లేక పోయిన భవన నిర్మాణం పనులు సాగించి నిర్మించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆకుల చంద్రశేఖర్ నిర్మిస్తున్న భవనాన్ని కోర్టు తిథు తీర్పు వచ్చేవరకు ఎలాంటి పనులు చేయకుండా నిలిపి వేయాలని తేదీ 30/12/2024న కార్యదర్శి నోటీసు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇట్టి విషయం పై ఎంపిడిఓ పాటిల్ జ్యోష్ణ కి ఫిర్యాదు చేయడం జరిగిందని,ఇంత వరకు


గ్రామ పంచాయతీ వాంకిడి కార్యాలయము, వాంకిడి
మండలం; వాంకిడి, జిల్లా కొమురం భీమ్ (ఆసిఫాబాద్)

నోటీస్

అనుమతి లేని అక్రమ కట్టడానికి కోర్టులో కేసు పెండింగులో ఉండగా తేదీ 13/11/2025న గ్రామపంచాయతీ కార్యదర్శి శివకుమార్ బిల్డింగ్ పర్మిషన్ ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఎంపిఓ ఖాజా ఆజీజుద్దీన్ (జావిద్) లపై చర్యలు తీసుకుని అక్రమ కట్టడ బిల్డింగ్ పర్మిషన్ రద్దు చేయాలని ఉన్నతాధికారులను వేడుకున్నారు.అక్రమ బిల్డింగ్ కట్టడం చేసి రెండు అంతస్థుల బిల్డింగ్ అయిందని వాపోయారు. తనకు ఎలాంటి న్యాయం జరగడం లేదన్నారు.బిల్డింగ్ కట్టడి మొదలు తేదీ 8/0824న మొదలు బిల్డింగ్ కట్టడం మొదలు పెట్టారన్నారు. అప్పటి నుంచి అధికారుల,కార్యాలయాల చుట్టుపక్కల తిరిగిన తగిన న్యాయం లేదని గుండెలు బాదుకున్నారు. కార్యదర్శి పర్మిషన్ ఇవ్వని తేదీ 25/10/25వరకు బిల్డింగ్ కట్టి ఉందని చెప్పారు. కార్యదర్శి పర్మిషన్ ఇచ్చిన తేదీ 13/11/25న ఇచ్చారన్నారు. అనుమతి లేదని ఒక నోటీసు, ఉందని మరో నోటీసు కార్యదర్శినే ఇచ్చారన్నారు. ఇక తనకు న్యాయం జరగకపోతే న్యాయం చేయాలని చెబుతున్నారు.

**దీనిపై చరవాణిలో కార్యదర్శిని వివరణ కోరగా**

ఆ ఎవరు చెప్పండి భూ బాధితుడు మీడియాకు వచ్చారు. విషయం ఏమిటని అడిగితే పొంతన లేని సమాధానాలు నిర్లక్ష్యంగా చెబుతున్నారు. కార్యదర్శి అనుమతి ఇవ్వలేదని వెంటనే పూర్తి సమాచారం ఇవ్వకుండా చారవాణిలో నుంచి కార్యదర్శి అహంకార పూరిగా వ్యవహరించడం గమనార్హం.కార్యదర్శిపై ఇటీవల ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,నూతన ఉప సర్పంచ్ ఇతరత్రా ఆరోపణలు ఉన్నట్లు సమాచారం.

**ఎంపిడివో చరవాణిలో వివరణ**

ఎంపిడిఓ పాటిల్ జ్యోష్ణ ఎంపిఓ ని అడిగి చెబుతానని అన్నారు. నూతనంగా ఇటీవలే తాను బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. భూ బాధితుడు అయితే తన వద్దకు వచ్చినట్లుగా పేర్కొన్నారు.

# సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థలం పరిశీలన

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాలరూరల్ జనవరి05(ప్రజాజ్యోతి):** వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ కుమార్ దీపక్.సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి ప్రాంతంలో సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# గ్రామ సర్పంచులకు ఘన సన్మానం

**జైపూర్,జనవరి 5 (ప్రజా జ్యోతి):** ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో విజయం సాధించిన జైపూర్ మండలంలోని వివిధ గ్రామపంచాయతీల సర్పంచులకు మండల అధికారులు ఘనంగా సన్మానం నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను శాలువలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గ్రామ పంచాయితీలకు సర్పంచులే ప్రధాన ఆధార స్తంభాలని పేర్కొన్నారు. గ్రామాల్లో నెలకొన్న త్రాగునీటి సమస్యలు, డ్రైనేజీ, రహదారులు, పారిశు ధ్యం, వీధిదీపాలు, పేదల సంక్షమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి సమయానుకూలంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షమ,అభివృద్ధి పథకాలను అర్హులైన లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని సర్పంచులకు సూచించారు. గ్రామాల్లో పారదర్శక పాలనను అమలు చేస్తూ ప్రజలతో సమన్వయంతో పనిచేయాలని, గ్రామసభలను క్రమం తప్పకుండా నిర్వహించి ప్రజాభిప్రాయాలను తెలుసుకోవాలని అన్నారు.గ్రామ అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని, సమిష్టి కృషితోనే గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వనజా రెడ్డి,ఎంపిడిఓ జి.సత్యనారాయణ,డి ఈ ఏ. విద్యాసాగర్, ఎంపీఓ శ్రీపతి బాపు రావు, ఏఈపిఆర్ బి. రాజ్ కుమార్, కార్యాలయ సూపరింటెండెంట్ భాగ్య లక్ష్మి, పంచాయితీ కార్యదర్శులు, ఈ జి ఎస్ సిబ్బంది,సర్పంచులు పాల్గొన్నారు.

# సీఎం కప్ తెలంగాణ 2025 (2వ ఎడిషన్), గ్రామ స్థాయి ఎంపికల నమోదు

**మంచిర్యాల జిల్లా యువజన , క్రీడల అధికారి గుర్రాల హన్మంతరెడ్డి**

**మంచిర్యాల, 5, జనవరి ( ప్రజా జ్యోతి ):** సీఎం కప్ తెలంగాణ ఉ 2025 (2వ ఎడిషన్) కు సంబంధించి గ్రామ స్థాయి ఎంపికల కోసం ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ ప్రారంభించబడిందని, మంచిర్యాల జిల్లా యువజన , క్రీడల అధికారి గుర్రాల హన్మంతరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు .మంచిర్యాల జిల్లాలోని క్రీడాకారులందరు ఈ విషయాన్ని గమనించాలని ,ఆసక్తి గల క్రీడాకారులు అధికారిక వెబ్‌సైట్ https://satg.telangana.gov.in/cmcup/ ద్వారా తక్షణమే వారి పేర్లను నమోదు చేసుకోవలసిందగా కోరారు .గ్రామ స్థాయి పోటీల్లో పాల్గొనదానికి ఆన్‌లైన్ నమోదు తప్పనిసరని, నిర్ణీత గడువులోపు నమోదు పూర్తి చేయాలని , అధిక సమాచారం కోసం మొబైల్ నెంబర్ ౦9199635З9234 ను సంప్రదించవచ్చన్నారు

# పరందోలిఉముఖద్దంగుడా వరకు ఆర్టీసీ బస్సు సర్వీసు నడపాలంటూ వినతి

**కేరమేరి జనవరి 05 ప్రజా జ్యోతి:** పరందోలి నుంచి ముఖద్దంగుడా వరకు ఆర్టీసీ బస్సు సర్వీసును నడపాలని కోరుతూ సోమవారం నాడు గ్రామస్తులతో కలిసి ఆర్టీసీ డిఎం ఆదిలాబాద్ గారిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలకు రవాణా సౌకర్యం అత్యంత అవసరమని, ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్, ఆదిలాబాద్ జిల్లా చైర్మన్ బద్దం పురుషోత్తం రెడ్డి, ముఖద్దంగుడా గ్రామ సర్పంచ్ జాదవ్ విమల కేశవ్ పాల్గొన్నారు. అలాగే తోరత్ ఉత్తమ్, పవార్ రంగారావు, రాథోడ్ బాలకృష్ణ తదితరులు హాజరై బస్సు సర్వీసు ప్రారంభం వల్ల గ్రామాల అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. గ్రామస్తుల విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలిస్తామని ఆర్టీసీ డిఎం హామీ ఇచ్చినట్లు సమాచారం.

# మంచిర్యాల సిమెంట్ కంపెనీ కార్మికులకు న్యాయం చేయాలి

- కార్మికుల పోరాటాలకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంపూర్ణ మద్దతు
- మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ



**మంచిర్యాల, 5, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల సిమెంట్ కంపెనీ కార్మికులకు న్యాయం చేయాలని, వారు చేపట్టిన పోరాటాలకు తమ తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నదని మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ ప్రటించారు . మంచిర్యాల జిల్లా లోని మంచిర్యాల సిమెంట్ కంపెనీ (ఎంసీసీ) అకాల తొలగింపు అలాగే కార్మికులకు సర్వీస్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎంసీసీ గెట్ ముందు సోమవారం నుంచి రిలే నిరాహార దీక్షలను కార్మికులు, వారి కుటుంబ సభ్యులు చేపట్టగా వారి రిలే నిరాహార దీక్షల స్థలాన్ని సందర్శించిన మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ పూర్తి మద్దత్తు ను తెలిపారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ, మంచిర్యాల సిమెంట్ కంపెనీ (ఎంసిసి) గతంలో మూతపడటంతో వందలాది మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయి రోడ్డున పడిన విషయం అందరికీ తెలిసిందే అని,కంపెనీ యాజమాన్యం కార్మికులను తొలగించినప్పటికీ, వారికి చట్టబద్ధంగా రావాల్సిన సర్వీస్ పరిహారం, బకాయిలనుఇప్పటికీ చెల్లించకపోవడం అత్యంత అన్యాయమని, తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ తీవ్రంగా ఖండించారు. ఇప్పుడు కంపెనీపై ఉన్న బ్యాంకు అప్పుల పేరుతో కార్మికులకు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా కంపెనీ ఆస్తులను బ్యాంకులు వేలం వేయడానికి సిద్ధమవడం కార్మికుల హక్కులపై దాడిగా అయన అభివర్ణించారు. కార్మికుల కష్టాన్ని, దోచుకున్నారని, ఆస్తులను ముందుగా కార్మికుల బకాయిలు తీర్చిన తరువాతే ఏ నిర్ణయమైనా తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల సర్వీస్ పరిహారం సొమ్మును వెంటనే పూర్తిగా సెటిల్మెంట్ చేయాలని, కంపెనీలో ఉన్న ప్రభుత్వ భూముల్లో ప్రతి కార్మిక కుటుంబానికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని, కార్మికుల బకాయిలు చెల్లించకుండా ఆస్తుల వేలం, అమ్మకం ప్రక్రియను తక్షణమే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు, ఆందోళన కార్యక్రమాలకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంపూర్ణ మద్దతుతో కార్మికులకు అండగా నిలిచి పోరాడుతుందని మహేష్ వర్మ స్పష్టం చేశారు. కార్మికుల ఐక్యతే పరిష్కారానికి మార్గం చూపుతుందన్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని, కార్మికుల సమస్యను పరిష్కరించాలని కోరారు. లేదంటే కార్మికులకు అండగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ నుండి ఆందోళన కార్యక్రమాలు చెప్పపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పాకాల దినకర్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు దాస్యపు దీపక్, సహాయ కార్యదర్శి పడాల శివతేజ, విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్తపు రాజశేఖర్, విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి చెల్పూరి మహేష్, నస్పూర్ సోషల్ మీడియా కన్వీనర్ కొలిపాక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పాసిపోయిన అన్నం, కూరగాయలు రోడ్డుపై

**ఆసిఫాబాద్, జనవరి 05 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలోని కేజీబీవీ హాస్టల్ సిబ్బంది పాసిపోయిన అన్నం, కూరగాయలను గంగాపూర్ నర్సరీ లో మెన్ రోడ్ మీద పడేస్తున్నారని గంగాపూర్ గ్రామ పంచాయతీ మాజీ సీనియర్ వార్డ్ మెంబెర్ ముంజం వినోద్ కుమార్ ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీపీ ట్రాక్టర్ డైలీ పంపిన చెత్త మురిగి పోయిన ఆహారం బయట పంపడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు.దీంతో స్థానికులు దుర్వాసనకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అపరిశుభ్రత వాతావరణం నెలకొందని వాపోయారు. ఇకనైనా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్పందించి సిబ్బందినీ బయట మురిగి పోయిన ఆహారం నీ పడేయకుండా చూడాలని కోరారు.లేనియెడల స్పందిచాకుంటే జిల్లా కలెక్టర్ కి ఫీర్యాదు చేస్తానని తెలిపారు.







## అడవిపంది ని వేటాడి చంపినవారికి 14 రోజులు రిమాండ్.

**జన్నారం,జనవరి5(ప్రజాజ్యోతి)** అడవి పందిని వేటాడి చంపిన ముగ్గురికి న్యాయస్థానం 14 రోజులు రిమాండ్ విధించినట్లు తాళ్లపేట ఎఫ్ఆర్ఓ సుష్మారావు తెలిపారు.ఆమె తెలిపిన వివరాల ప్రకారం తత్రపోష గూడెం కు చెందిన గడ్డం భీమయ్య, తత్ర భీమయ్య, కొత్తపల్లి పోషం లకు చెందిన నివాసాలపై దాడులు జరపగా వారు అడవి పందిని అక్రమంగా వేటాడి వండుకొని తినడంలో నేరుగా పాల్గొన్నారు.గడ్డం భీమయ్య మరియు తత్ర భీమయ్య నివాసాల నుండి అడవి పంది మాంసాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిని సోమవారం రోజు న్యాయస్థానం ముందు హాజరపరచగా న్యాయస్థానం వారికే 14 రోజుల రిమాండ్ విధించి లక్షటిపేట జైలుకు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ సుష్మారావు మాట్లాడుతూ వన్యప్రాణులను వేటాడు చంపడం నేరమని భారతీయ వన్య ప్రాణి సంరక్షణ చట్టం 1972 నిబంధనలకు విరుద్ధమైన ధైర్యంగా పరిగణించబడుతుందని అన్నారు వన్యప్రాణులను వేటాడడం గానీ ,తినడం గానీ, మాంసాన్ని విక్రయించడం గానీ చేసినచో అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు

## ఘనంగా మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ ప్రథమ వార్షికోత్సవం



**మంచిర్యాల/బెల్లంపల్లి, 5, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ ప్రథమ వార్షికోత్సవంను రైల్వే స్టేషన్ వద్ద కల అకాడమీ ప్రాంగణంలో అకాడమీ నిర్వాహకులు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా అకాడమీ నిర్వాహకులు తమ అకాడమీకి సంవత్సర కాలంగా సహాయ సహకారాలు అందజేసిన పలువురికి క్రికెట్ పాఠాలు నేర్చుకుంటున్న చిన్నారుల తల్లిదండ్రులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అకాడమీ నిర్వాహకులు అల్లం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఎస్జిఎఫ్ లో అండర్ 14 అండర్ 17 అండర్ 19 విభాగంలో తమ వద్ద క్రికెట్ నేర్చుకుంటున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని, అలాగే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలో కూడా ఎంపికైనట్లు తెలిపారు. బెల్లంపల్లి తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, రీర్ గ్రూప్ చైర్మన్ రాజేష్ గౌడ్, ఎస్ జి ఎఫ్ కాలేజ్ పిడి బాబురావు, ఎస్ జి ఎఫ్ స్కూల్స్ ఆర్గనైజర్ గోపాల్ ఒకేషనల్ గ్రూప్ ప్రిన్సిపాల్ రాజేష్, కోచ్ గౌతం, న్యాయవాది నల్లుల సంగీత, తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలతో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన శ్యామ్ నాయక్



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 05 ప్రజా జ్యోతి:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి ఆసిఫాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన పలు ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీస్కుళ్లినట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. ఈ భేటీ సానుకూల వాతావరణంలో జరిగిందని, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సహకరిస్తుందనే ఆశాభావాన్ని అజ్మీరా శ్యామ్ నాయక్ వ్యక్తం చేశారు.

# పోతురాజు ధర్మరాజుల దేవస్థానం జాతర గోడప్రతుల ఆవిష్కరణ



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 5 ప్రజా జ్యోతి :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా_రమెరి మండలం సవర్ఖేడ పంచాయతీ ఇంధాపూర్ గ్రామంలో ఈ నెల 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ పోతురాజు ధర్మరాజుల దేవస్థానం జాతర మహోత్సవానికి సంబంధించిన గోడప్రతులను డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సోమవారం విడుదల చేశారు. ఆసిఫాబాద్ పట్టణంలోని ఆమె క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ, జాతర మహోత్సవాన్ని ఆదివాసీ సంప్రదాయాలు, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ జాతర ఆదివాసీల ఐక్యతకు ప్రతీకగా నిలిచే పర్వదినమని, వారి సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే ముఖ్యమైన ఉత్సవమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలోని మీ సేవా కేంద్రాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య



**మంచిర్యాల, 5, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లాలోని మీ సేవా కేంద్రాల నిర్వాహకులు తమ కేంద్రాల నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య సూచించారు . జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, ఈ – డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్ లతో కలిసి మీసేవ కేంద్రాల నిర్వాహకులతో సోమవారం సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మీసేవ కేంద్రాలు ప్రభుత్వానికి, ప్రజలకు వారిధిగా ఉంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు వేదికగా పని చేస్తున్నాయన్నారు. మీ సేవ కేంద్రాల నిర్వా హకులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, తమ కేంద్రాల పని వేళలను ఖచ్చితంగా పాటించాలని, వివిధ సేవలకు సంబంధించి దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం నిర్దేశించిన ధరల పట్టికను ప్రతి మీ సేవ కేంద్రంలో ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాలని తెలిపారు. నిర్దేశిక రుసుముకు మించి వసూలు చేయ కూడదని, దరఖాస్తు సమయంలో జాగ్రత్తలను వహిం చాలని, ప్రతి మీ సేవ కేంద్రంలో హెల్ప్ లైన్ నెంబర్, సంబంధిత తహసిల్దార్ పేరు, మొబైల్ నెంబర్ తప్పనిసరిగా ప్రదర్శించాలని తెలిపారు. మీసేవ కేంద్రాల కాల పరిమితి ముగిసిన వారు మార్చి లోగా తమ అనుమతులను పునరుద్ధ రించుకోవాలన్నారు. మీసేవ కేంద్రం పొందిన వారు మాత్రమే కేంద్రాన్ని నిర్వహించాలని, వివిధ సేవల నిమిత్తం మీ సేవ కేంద్రానికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహ రించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కనీస సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అర్హత గల ప్రతి రైతుకు గుర్తింపు సంఖ్య కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ ప్రక్రియ నిర్వహించేందుకు మీ సేవా కేంద్రాలకు అవకాశం కల్పించడం జరిగిందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రక్రియ నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తలసేమియా సికిల్ సెల్ వికలాంగుల సమస్యలను పరిష్కరించాలి

**మంచిర్యాల, 5, జనవరి ( ప్రజా జ్యోతి ):** తలసేమియా సికిల్ సెల్ వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ కోరారు .తలసేమియా సికిల్ సెల్ వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని డిజేబిలిటీ బిల్లు 2016 ప్రకారంగా జిల్లా వ్యాప్తంగా వికలాంగుల కమిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు కాసర్ల శ్రీనివాస్, బండ అవినాష్ ల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2016 ఆక్ట్ ఆర్.పి. డబ్ల్యు.డి చట్టాలను జిల్లా వ్యాప్తంగా అమలు చేయాలని, ఈ చట్టం ప్రకారంగా 6 సంవత్సరాల వయసు నుండి 18 సంవత్సరాల వయసు గల వికలాంగుల పిల్లలకు 1వ తరగతి నుండి డిగ్రీ వరకు ఉచిత విద్యను అందించాలన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఐదు శాతం సీట్లు రిజర్వేషన్ కేటాయించాలని, 21 రకాల వికలాంగులకు ఉద్యోగాలలో 4 శాతం రిజర్వేషన్ కేటాయించాలన్నారు. అర్హులైన వారందరికీ అంత్యోదయ కార్డులు ఇవ్వాలి. ఇందిరమ్మ ఇండ్లలో 5 శాతం రిజర్వేషన్ కేటాయించాలని, వికలాంగులను చిన్నచూపు చూసిన అవహేళన చేసిన దురుసుగా ప్రవర్తించిన వికలాంగుల చట్టం ప్రకారము 6 నెలల జైలు శిక్ష పదివేల రూపాయలకు వరకు జరిమానా విధించబడుతుందని, కావున ఈ వికలాంగుల చట్టంలోని 2016 యాక్ట్ ప్రకారంగా ఈ వికలాంగుల చట్టాలను జిల్లా వ్యాప్తంగా అమలు చేయాలి. ప్రజలకు అధికారులకు ఈ చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ వికలాంగుల చట్టాలను జిల్లా వ్యాప్తంగా పూర్తి స్థాయిలో అమలు చేయడానికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారులతో వికలాంగుల కమిటీ ఏర్పాటు చేసి ఈ వికలాంగుల సమస్యలన్నీ పరిష్కరించడానికి కమిటీ పూర్తి బాధ్యత వహించాలన్నారు. కావున జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని అలాగే జిల్లాలోని ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని వికలాంగుల కమిటీలు ఏర్పాటు చేసి ఈ చట్టాలను అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ప్రజా ప్రతినిధులపై ఆధారపడి ఉన్నదని, కావున ఈ చట్టాలను గౌరవించి చట్టాలు అమలు చేసే విధంగా చూడాలని కోరుకొనుచున్నామన్నారు. ఈ వికలాంగుల చట్టాలు అమలు కానీ ఎడల జిల్లాలోని వికలాంగుల సంఘాలను కలుపుకొని ఆందోళన చేయవలసి ఉంటుందని, కావున వికలాంగులు రోడ్లపైకి రాకుండా న్యాయ బద్దంగా రావలసిన హక్కులను వికలాంగులకు ఇచ్చి ఈ చట్టాలను గౌరవించాలని కోరారు.



# నాణ్యతా ప్రమాణాలకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలి

- అన్ని ఏరియాల జీఎం లకు డైరెక్టర్ ల సూచనలు

**మంచిర్యాల, 5, జనవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో బొగ్గు నాణ్యతా ప్రమాణాలకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని, తగిన గ్రేడ్ బొగ్గు సరఫరాకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) వెంకటేశ్వర్లు అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లను ఆదేశించారు. కొత్తగూడెం కార్పోరేట్ కార్యాలయం నుంచి ఆయన ఏరియాల జనరల్ మేనేజర్లు , క్వాలిటీ విభాగం అధికారులతో సోమవారం ప్రత్యేక సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేడు బొగ్గు మార్కెట్ లో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఉందని, నాణ్యతా ప్రమాణాలు లేని బొగ్గును వినియోగదారులు స్వీకరించడం లేదని, కనుక బొగ్గు ఉత్పత్తి ప్రదేశం నుంచి మొదలుకొని వినియోగదారులకు పంపించే లోడింగ్ ప్రాంతం వరకు విధులు నిర్వహిస్తున్న అధికారులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాల పాటింపుకు వివిధ ఏరియాల్లో తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) బి. వెంకన్న, జనరల్ మేనేజర్ (సీపీపీ) ఎ. మనోహర్, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ మరియు మార్కెటింగ్) టి. శ్రీనివాస్, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# ఖమన గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 5 ప్రజా జ్యోతి:** ఖమన గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం కింద గృహ నిర్మాణ పనులను భూమి పూజతో అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సునీత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ లోబడే లాహుకుమార్, గ్రామ కమిటీ మెంబర్ గంగాధర్ పాల్గొని ప్రభుత్వ పథకాల ప్రాముఖ్యతను వివరించారు. పేదలందరికీ సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా గ్రామంలోని అర్హులైన కుటుంబాలకు మేలు జరుగుతుందని గ్రామ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# గుడుంబా అక్రమ మద్యం వ్యాపారుల బైండోవర్

**రామకృష్ణాపూర్, జనవరి 5 (ప్రజా జ్యోతి):** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోఅక్రమంగా గుడుంబా,మద్యం విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను సోమవారం మందమర్రి తహసీల్దార్ ముందు హాజరుపరిచి బైండొవర్ చేసినట్లు రామకృష్ణాపూర్ ఎస్ఐ భూమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పట్టణంలో గుడుంబా, అక్రమ మద్యం విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గుడుంబా రహిత సమాజం కోసం ప్రత్యేక దాడులు, తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి అక్రమ కార్యకలాపాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వాంకిడి మండలంలో మోడల్ స్కూల్ ఏర్పాటు డిమాండ్

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 05 ప్రజా జ్యోతి:** బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్, వాంకిడి మండలంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యారంగ సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా సోమవారం వాంకిడి మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ, మండలంలోని నిరుపేద బహుజన బిడ్డల కోసం ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో రెసిడెన్షియల్ మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాల్సిందన్నారు. అలాగే, వాంకిడి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి, విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులను నియమించాలనని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లోబడే లాహుకుమార్, బీసీ యువజన సంఘం నాయకులు బొట్టుపల్లి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా గ్రామగ్రామాన నిరసనలు

**నరేగా రద్దుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఆందోళనలు**

**కేరమేరి జనవరి 05 ప్రజా జ్యోతి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీ నరేగా)ను రద్దు చేసి, దాని స్థానంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన "వీబీజీ రామ్ జీ" అనే కొత్త చట్టం పేద కూలీలకు తీవ్ర అన్యాయం చేస్తోందని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క విమర్శించారు. ఈ చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు జనవరి 5 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మండలం పరండోలి గ్రామపంచాయతీలో గ్రామ గ్రామాన ఉపాధి హామీ కూలీలతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని పూర్తిగా రద్దు చేసే వరకు పోరాటం ఆగదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. బీజేపీ ప్రభుత్వం కూలీలు, పేదల కడుపుల మీద కొడుతోందని, ప్రజలకు మేలు చేసే



ఒక్క మంచి పని కూడా చేయలేదని ఆత్రం సుగుణక్క ఆరోపించారు. "మోడీ హటావ్ఉదేశ బచావో" నినాదంతో ప్రజలంతా కలిసికట్టుగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీకి ఒక్క సీటు కూడా రానివ్వకుండా పోరాడాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమయపాలన గాలికి వదిలేశారు!

- **ఉద్యోగుల నిర్లక్ష్యంతో ప్రజల సహనం పరీక్ష**
- **ప్రభుత్వ కార్యాలయాలా లేక గేట్లు మాత్రమే ఉన్న భవనాలా?**

**ప్రజా జ్యోతి,క్రైమ్ రిపోర్టర్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జనవరి 1/5/2026:** వాంకిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగుల సమయపాలన పూర్తిగా కుప్ప కూలిందన్న ఆరోపణలు ప్రజల్లో బలంగా వినిపిస్తున్నాయి. నిర్ణీత కార్యాలయ సమయాలు ఉన్నప్పటికీ, ఉద్యోగులు ఆలస్యంగా రావడం, కొంతమంది అయితే కార్యాలయాల ముఖమే చూపించకపోవడం నిత్యకృత్యంగా మారిందని స్థానికులు మండిపడుతున్నారు. ఉదయం నుంచే పింఛన్లు, ఆదాయ, కుల, నివాస ధ్రువపత్రాలు, భూ సంబంధిత పనుల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే ప్రజలకు "ఈరోజు సిబ్బంది లేరా రేపు రండి" అనే సమాధానమే పరిపాటిగా మారిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ, ప్రజల సేవను పక్కనపెట్టి, వ్యక్తిగత పనులకే ప్రాధాన్యం ఇస్తున్న ఉద్యోగులపై చర్యలు ఎందుకు లేవు? ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఎక్కడ? హాజరు రిజిస్టర్లు కేవలం షోపీసులుగా




మారాయా? అనే ప్రశ్నలు ప్రజల్లో ఉధృతంగా వినిపిస్తున్నాయి. కార్యాలయాలు తెరవడంలో ఆలస్యం, ఫైళ్ల కదలికలో నిర్లక్ష్యం, ప్రజలపై అవమానకరమైన ప్రవర్తను ఇవన్నీ కలిసి వాంకిడి మండలంలో పాలనా వైఫల్యానికి ప్రతీకలుగా మారాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజలే రోడ్లెక్కి ప్రశ్నించే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు స్పందించి, ఉద్యోగుల హాజరు రికార్డులు కార్యాలయాల పని వేళలు ప్రజల ఫిర్యాదులపై తక్షణ విచారణ జరిపి కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజా సేవ అంటే ఇష్టం వచ్చినట్లు రావడం కాదూ బాధ్యతతో సమయానికి పనిచేయడమే!

# డబుల్ బెడ్ రూమ్ కాలనీ ప్రత్యేక వార్డుగా విభజించాలి

**ఖానాపూర్ జనవరి 5( ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ మున్సిపల్ పరిధిలోని కొమరం భీమ్ చౌరస్తాలో గల డబుల్ బెడ్ రూమ్ కాలనీ ప్రత్యేక వార్డుగా కేటాయించాలని మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ కు సోమవారం వినతి పత్రం సమర్పించారు కాలనీలో 400 ఇండ్లతో పాటు సుమారు 1500 మంది జనాభా కలిగి ఇక్కడ నివాసం ఉంటున్న అపార్ట్మెంట్లకు ఇంటి నెంబర్లతో సహా కలిగి ఉన్నారని కాలనీ వాసులు నందిరామయ్య బాణావత్ గోవింద్,అఖిల్,సమీ,నరసింహ స్వామి సురేష్ తదితరులు పాల్గొన్నారు



# సెల్ ఫోన్ అప్పగింత

**వాంకిడి,జనవరి 05(ప్రజజ్యోతి ):** వాంకిడి మండలం గోయగం ఏరియా కు చెందిన ఎస్కే లతీఫ్ రియల్ మీ మొబైల్ వాంకిడి మార్కెట్ ఏరియాలో పోవడం వల్ల వాంకిడి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయగా పోలీసు వారు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితుడి కి



అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా వాంకిడి ఎస్ ఐ దుర్గం మహేందర్ మాట్లాడుతూ మొబైల్ పోయిన లేదా దొంగిలించబడిన ప్రతి ఒక్కరూ కూడా త్వరగా స్పందించి సి ఇ ఐ ఆర్ పోర్టల్ నందు ఫిర్యాదు నమోదు చేస్తే మొబైల్ ట్రేస్ అవ్వడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది తెలియజేశారు. మరియు ఈ మొబైల్స్ ట్రేస్ చేయుటలో ప్రతిభ కనబర్చిన పోలీస్ కానిస్టేబుల్ నయీమ్ అభినందించినారు.

# చిర్రకుంటలో ఇందిరమ్మ ఇళ్ల పనుల పరిశీలన

**లబ్ధిదారులకు నాణ్యమైన ఇళ్లు అందించాలన్న సర్పంచ్ శ్రీలత తిరుపతి**

**మందమర్రి టౌన్ జనవరి 5 ప్రజా జ్యోతి :** మందమర్రి మండలం చిర్రకుంట గ్రామపంచాయతీలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ శ్రీలత తిరుపతి సోమవారం పరిశీలించారు. గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు



కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత కాలంలో పూర్తి కావాలని ఆమె అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు.ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి, ఉపయోగిస్తున్న సామగ్రి నాణ్యతను సర్పంచ్ స్వయంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ పథకం లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధిలో భాగంగా సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షస్తూ ప్రజలకు న్యాయం చేయడం తమ బాధ్యతని సర్పంచ్ శ్రీలత తిరుపతి తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ జోష్ణ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు గద్దె రామచందర్, కొమురయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలతో కలెక్టర్‌ను సన్మానించిన సుగుణక్క


**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 5 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేను డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథ్‌తో కలిసి కలెక్టర్‌ను శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో ఉన్న గ్రామాలకు మెరుగైన రహదారులు, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో ఈ నెల 11న నిర్వహించనున్న హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజబెత్ వర్ధంతి సభ ఏర్పాట్లపై చర్చించారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో రాయి సెంటర్ సర్మేడి కుంరం దుందే రావు, ఆత్రం దత్తు, కుంరం గుణవంత్ రావు, డోంగ్రి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సత్వర పరిష్కారం కావడానికి టోల్ ఫ్రీ నంబర్

**విద్యుత్ వినియోగదారులకు ఫిర్యాదులకై 1912 టోల్ ఫ్రీ సేవలు**

**ప్రజలకు 24/7 అందుబాటులో టోల్ ఫ్రీ నంబర్: ఎస్ఈ వెల్లడి**



**ఆసిఫాబాద్, జనవరి 05 (ప్రజాజ్యోతి):** టిజిఎన్పీడీసీఎల్ ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించే క్రమంలో 1912 టోల్ ఫ్రీ సేవలను మరింత విస్తృత పరిచామని ఆసిఫాబాద్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఉత్తమ్ జాడె తెలిపారు.కార్పొరేట్ కార్యాలయం నుండి టోల్ ఫ్రీ సేవలు నిర్వహించబడుతున్నాయని, జిల్లా లోని విద్యుత్ వినియోగదారులు ఈ టోల్ ఫ్రీ సేవలను సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. సాంకేతికతను జోడించి సిబ్బందిని పెంచి టోల్ ఫ్రీ సేవలను మరింత పటిష్ట పరిచామని తెలిపారు.టోల్ ఫ్రీ నంబర్ 1912 అని తెలిపారు . ప్రజల్లోకి విస్తృతంగా ఈ టోల్ ఫ్రీ నంబర్ ను తీసుకువెళ్తున్నామని చెప్పారు. ట్రాన్స్ఫార్మర్ల ఫెయిల్యూర్లు, విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా, బిల్లుల్లో ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్నా, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్, విద్యుత్ మీటర్ల మార్పు, అన్ని రకాల కొత్త సర్వీసుల మంజూరుకు సంబంధించిన పేరు మార్పు, క్యాటగిరి మార్పు , లోడ్ మార్పు తదితర సమస్యల కొరకు టోల్ ఫ్రీ నంబర్ 1912 కు సంప్రదించి సేవలు పొందగలరని కోరారు . ఇందులో భాగంగా విద్యుత్ వినియోగదారుడు ముందుగా 1912 కు ఫోన్ చేయగానే అట్టి ఫిర్యాదును స్వీకరించి, స్వీకరించిన ఫిర్యాదును నమోదు చేసి, నమోదు తాలూకు సమాచారం సంబంధిత అధికారికి వెళ్తుందని, అలాగే ఫిర్యాదు దారునికి, మెసేజ్ రూపంలో వెళు తుందన్నారు. అట్టి ఫిర్యాదును ఆ అధికారి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. 1912 పై వచ్చిన ఫిర్యాదులను ఉన్నత స్థాయి అధికారులు సమీక్షను నిర్వహించడం జరుగుతుందన్నారు. సమీక్ష చేయడం వలన త్వరిత గతిన పరిష్కారం అవుతాయని వివరించారు. వినియోగదారుల ఫిర్యాదులు సత్వర పరిష్కారం కావడానికి టోల్ ఫ్రీ నంబర్ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. వినియోగదారుల అభిప్రాయం కూడా తీసుకోబ డుతుందని అన్నారు. జిల్లా పరిధిలో విద్యుత్ అధికారులతో పట్టణ బాట, పల్లె బాట, పొలం బాట కార్యక్రమాలు నిర్వహించామని ఆయన వివరించారు. ఈ తనిఖీల్లో గుర్తించిన సమస్యలను తక్షణమే పరిష్కరించినట్లు పేర్కొన్నారు. వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి కంకణ బద్ధులై పనిచేస్తున్నామని పేర్కొన్నారు.

# ఫిర్యాదిదారుడితో, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి

**పోలీస్ అధికారులు,సిబ్బంది విధి నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని: ఎస్పీ సూచన**



**ఆసిఫాబాద్, జనవరి 05 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ రెబ్బెన పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, నమోదు చేసిన రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, స్టేషన్ హాజరు రిజిస్టర్, స్టేషన్ శుభ్రత తదితర విభాగాలను పరిశీలించారు.ఎస్పీ ఎస్హెచ్ఓ వెంకటకృష్ణ, స్టేషన్ సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో చట్టవ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, మాదకద్రవ్యాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదిదారుడితో, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, లా అండ్ ఆర్డర్ విషయంలో రాత్రిపూట పర్యవేక్షణ, ఫ్లైటింగ్, ప్యాట్రోలింగ్ను కచ్చితంగా కొనసాగించాలని సూచించారు. ప్రజాభద్రతకు విఘాతం కలిగించే వారిఅబక్రీక్రీపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్పీ వెంట రెబ్బెన సీఐ సంజయ్ ఉన్నారు.

# గెలిచిన నూతన సర్పంచ్ పరిపాలన ఆదిలోనే కుంటు



**ఆసిఫాబాద్, జనవరి 05 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం నవేదరి గ్రామపంచాయతీ సర్పంచ్ గెలిచి రోజులు కావస్తున్నా అర్లి గ్రామంలో ఎందుకు డ్రైనేజీలు శుభ్రం చేయడం లేదని గ్రామానికి చెందిన పురుషోత్తం,కాలనీ వాసులు వాపోయారు.నూతన సర్పంచ్ పరిపాలన ఆదిలోనే కుంటు పడుతుందని పలువురు భావిస్తున్నారు. గ్రామంలో డ్రైనేజీలు అధ్వాన్నంగా ఉన్నాయని తెలిపారు. డ్రైనేజీ మురికి కాలువలు కంపు కొడుతున్న నూతన సర్పంచ్ ఎందుకు పట్టించుకోకుండా మౌనంగా ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రైనేజీల్లో మురుగు నీరు అనేక చెత్తాచెదారం నిండిపోయి స్థానిక నివాస గృహాలకు దుర్వాసన వేదజల్లుతుందన్నారు. కార్యదర్శి, నూతన సర్పంచ్ గా గెలుపొందిన సర్పంచ్ కి చెప్పిన పట్టించు కోవడం లేదని ఆరోపించారు. అధికారులు స్పందించి గ్రామంలోని మురికి కాలువ డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి ప్రజలకు దుర్వాసన సమస్య నుంచి ఉపశమనం కలిగించాలని కోరారు. లేనియెడల గ్రామస్తులు కంపుకు ఆరోగ్యం క్షీణించి ఆసుపత్రి పాలు అయ్యే దుస్థితి లేకపోలేదని సంకోచించారు.



# ఓంరాజ్ వంగేపూరి భీమయ్యాక్ స్వామి దేవస్థానం గోడ పత్రుల ఆవిష్కరణ

**కేరమేరి జనవరి 5 ప్రజా జ్యోతి:** కేరమేరి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో కేరమేరి మండలంలోని చిన్న పట్నాపూర్ గ్రామంలో జరిగే శ్రీశ్రీశ్రీ ఓంరాజ్ వంగేపూరి భీమయ్యాక్ స్వామి పూజ గోడ పత్రులను మాజీ ఎంపీపీ మోతిరం గారు, కేరమేరి సర్పంచ్ పెందుర్ ఆనంద్ రావు సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఆత్రం ధర్ము, కుద్మేత ఖుద్దు, ఉపసర్పంచ్ శ్రీకాంత్ తుడుం, మండల అధ్యక్షులు సోము పటేల్, మాజీ సర్పంచులు జగన్నాథ్ రావు, జ్ఞానేశ్వర్, మాజీ ఉపసర్పంచ్ నిసార్, నాయకులు యూనిస్, రాము, భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధతో గోడ పత్రుల ఆవిష్కరణను చూశారు.

# దివ్యాంగులకు చట్టం 2016 ను అమలు చేయాలి

**పోలీస్ కమిషనర్ కు వినతి పత్రం**

**మంచిర్యాల, 5, జనవరి ( ప్రజా జ్యోతి ):** దివ్యాంగుల చట్టం 2016 సెక్షన్ 91(ఏ )91(బి )ప్రకారం వికలాంగులను దూషించిన, దాడి చేసిన కేసు నమోదు చేయాలని జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ కోరారు . రామగుండం పోలీస్ కమిషనరేట్ లో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ కు వివిచ్ఐఎస్ జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు . వికలాంగులు 2016 చట్టం ప్రకారం పోలీస్ శాఖ న్యాయ శాఖ ఇతర సంబంధిత శాఖల నుండి ప్రత్యేక రక్షణ సదుపాయాలు ఎస్సీ ఎస్టీ మాదిరిగా వికలాంగులకు వర్తింపచేయాలని, వికలాంగుల సౌకర్యార్థం అన్ని పోలీస్ స్టేషన్ లలో కార్యాలయంలో వీల్ చైర్స్ ఏర్పాటు చేయాలని, వికలాంగుల సౌకర్యార్థం పోలీస్ స్టేషన్లలో ర్యాంపులు ఏర్పాటు చేయాలని కోరారు .జిల్లాలో వికలాంగుల చట్టం మీద అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి పోలీస్ శాఖ వారికి మరియు వికలాంగులకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ తో పాటు జిల్లా కన్వీనర్ బి వి అప్పారావు, నాయకులు ఇందూరి రమేష్, కంచర్ల సదానందం, దురిశెట్టి లక్ష్మణ్, మాదావి షేక్ రావు ,తదితరులు పాల్గొన్నారు.



# వాంకిడి మండలంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలి

వాంకిడి,జనవరి 05(ప్రజాజ్యోతి ): వాంకిడి మండలంలో విద్యరంగ సమస్యల అధ్యయన యాత్ర నిర్వహించిన బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ వాంకిడి మండలంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్ డిమాండ్ చేశారు బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యారంగ సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా సోమవారం రోజు వాంకిడి మండల ంలోని వివిధ విద్యాలయాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి అక్కడున్న సమస్యలు తెలుసు కున్నారు ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ వాంకిడి మండల వ్యాప్తంగా ఉన్న నిరుపేద బహుజన బిడ్డల కోసం ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో రెసిడెన్షియల్ మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు వాంకిడి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని,




విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులని నియమించాలన్నారు ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లోబడే లాహుకుమార్, బీసీ యువజన సంఘం నాయకులు బొట్టుపల్లి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# బొగ్గుగని ఉద్యోగులకు గ్రాట్యుటీ 20 నుంచి 25 లక్షలకు పెంపు

**పెరిగిన గ్రాట్యుటీ 1,అక్టోబర్ ,2025 నుంచి అమలుకు ఉత్తర్వులు**

మంచిర్యాల, 5, జనవరి ( ప్రజా జ్యోతి ): బొగ్గుగని ఉద్యోగులకు పదవి విరమణ తర్వాత చెల్లించే గ్రాట్యుటీ 20 నుంచి 25 లక్షలకు పెరిగింది . పెరిగిన ఈ గ్రాట్యుటీని 1,అక్టోబర్ ,2025 నుంచి అమలుకు ఉత్తర్వులు సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి .ఈ ఉత్తర్వులను కోల్ ఇండియా జనరల్ మేనేజర్ (హ్యూమన్ రేసోర్సు ),పాలసీ సెల్ నాచర్ విడుదల చేశారు . వివరాల ప్రకారం .. 2017 డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ టడిపిఈ ) వేతన సవరణ మార్గదర్శకాల అమలులో భాగంగా జారీ చేయబడిన 8, ఆగస్టు,2018 నాటి కోలిండియా లిమిటెడ్ ఆఫీస్ మెమోరండం నం. సి ఐ. ఎల్ /సి 5ఏ ( పిసి )/ వేతన సవరణ 2017/2972 లోని క్లాజ్ ౹ × (అఆ ) లోని నిబంధనల ప్రకారం మరియు పారిశ్రామిక డియర్ నెస్ అలవెన్స్ 50 శాతం (ఐ. డి. ఏ. 51.8 శాతం ) దాటిన తర్వాత, కోల్ ఇండియా లిమిటెడ్ మరియు దాని అనుబంధ సంస్థల ఎగ్జిక్యూటివ్ లు మరియు నాన్ యూనియన్డ్ సూపర్వైజర్లకు చెల్లించవలసిన గ్రాట్యూటీ పరిమితిని ప్రస్తుత పరిమితిలో 25 శాతం పెంచడం



జరిగిందని ఇది 1, అక్టోబర్,2025 నుంచి అమల్లోకి వస్తుందని కోల్ ఇండియా జనరల్ మేనేజర్ తన ఉత్తర్వులో తెలిపారు. ఇప్పటికే ఉన్న గ్రాడ్యుడ్ సీలింగ్ 20 లక్షలు కాగా, సవరించిన గ్రాటివిటీ సీలింగ్ పెంపు 25 లక్షలని ఆయన వివరించారు. ఇది కాంపిటెంటు అథరిటీ ఆమోదంతో జారీ చేయబడుతుందని కోల్ ఇండియా జిఎం తన ఉత్తర్వులో పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులను కోలిండియా పరిధిలోని ఈసీఎల్ బీసీసీఎల్ సిసిఎల్ ఎంసీఎల్ ఎన్సీఎల్ డబ్ల్యు సి ఎల్ఎస్ ఇసిఎల్ల కు చెందిన ఉన్నతాధికారులకు అనగా జనరల్ మేనేజర్లకు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లకు, హెడ్డాది డిపార్ట్మెంట్ లకు కూడా జారీ చేశారు.

# నాయకత్వ లోపంతో నాశనం అవుతున్న నాణ్యత విద్య

**పేదింటి విద్యార్థుల పక్షన నిలబడేనా ? విద్యార్థి నాయకత్వం**

**కరెన్సీ కట్టలకు కట్టుబడిన నాయకత్వమా ?**

**కనిపించని విద్యార్థి నాయకత్వం**

కొమరం భీం జిల్లా ప్రతినిధి జనవరి 05 ప్రజా జ్యోతి: ప్రభుత్వం పేద ప్రజల పిల్లల కోసం నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో ప్రత్యేక గురుకులాలు హాస్టలు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న తపనతో కోట్లు ఖర్చుపెట్టి వెచించిన అవినీతి అధికారుల చేతిలో ఆవిరైపోతున్న నాణ్యమైన విద్య విద్యార్థుల పక్షన పోరాడే విద్యార్థి నాయకత్వ లోపంతో కొమరం భీమ్ జిల్లా కేంద్రంలో విద్యార్థులకు అందని ద్రాక్షగా మిగిలిన వైన్యం కొమరం భీం జిల్లా కేంద్రంలో గల వివిధ హాస్టల్లో విద్యార్థులకు నేటికి కూడా సరైన విద్య అందించలేని సంబంధిత అధికారులపై ప్రభుత్వం తక్షణమే యుద్ధ ప్రాతిపదికంగా ప్రత్యేక పరిశీలనలో చేపడుతూ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను బాధ్యతలు నుండి తొలగించి న్యాయంగా నీతిగా ధర్మంగా విద్యార్థుల పక్షన నిలబడుతూ సేవ దృకుడంతో పనిచేసే అధికారులకు బాధ్యతలు అప్పగించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరిన తల్లిదండ్రులు ఆర కోరగా జిల్లాలో గల విద్యార్థి నాయకత్వం పూర్తిగా సంపూర్ణంగా నాయకత్వానికి పురుడు పోసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నా మేధావి వర్గం. కరెన్సీ కట్టలకు కట్టుబడకుండా కష్టజీవుల విద్యార్థుల పక్షన నిలబడుతూ నూతన విద్యార్థి నాయకత్వం పురుడు పోసుకోనుంది





# జైత్పూర్ లో పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ

వాంకిడి,జనవరి 05(ప్రజాజ్యోతి ): వాంకిడి మండల కేంద్రంలోని జైత్పూర్ గ్రామపంచాయతీలో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పశువైద్య అధికారి డాక్టర్ శరణ్య మేడం ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోలే జ్యోతి గారు మరియు ఉప్ప సర్పంచ్ జాబోరే సునీత గారు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు నట్టల నివారణ ఎంతగానో ఉపయోగ పడుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది గణపతి, రాజు, నరేష్, వినోద్, లాలజి పాల్గొని పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. అలాగే గ్రామస్తులు కోలే పత్రు, జాబోరె తిరుపతి, కోట చంద్రయ్య, కోట శ్రీను, తిరుసుల్ల రామయ్య, తిరుసుల్ల గంగారం, జాల్లె సిదు, యువ నాయకుడు కోట కార్తీక్ గారు తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంతో పశువుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, రైతులకు ఆర్థిక నష్టం తగ్గుతుందని నిర్వాహకులు తెలిపారు.

# వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన సింగరేణి ఉద్యోగి రమాదేవికి బహుమతి ప్రధానం

మంచిర్యాల, 5, జనవరి ( ప్రజా జ్యోతి ): శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో పనిచేసే మహిళ ఉద్యోగులకు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో ఉత్తమ జనరల్ మేనేజర్ కార్యాలయంలోని అకౌంట్స్ డిపార్టుమెంటుకు చెందిన జూనియర్ అకౌంటెంట్ రమాదేవి ప్రతిభ చూపారు. ప్రతిభ చూపిన జూనియర్ అకౌంటెంట్ రమాదేవికి శ్రీరాంపూర్ ఏరియా ఎస్ ఓ టు జిఎం, బీసీ లైసెన్ అధికారి ఎన్ సత్యనారాయణ సోమవారం జి.ఎం కార్యాలయం లో బహుమతితో పాటు జ్ఞాపికను తన కార్యాలయంలో అందించారు. సావిత్రిబాయి పూలే ఆలోచనలను నేటి సమాజానికి ఎందుకు అవసరము" అనే అంశం పై నిర్వహించిన ఈ వ్యాసరచన పోటీలో రమాదేవి తనదైన శైలిలో నేటి కాలమాన పరిస్థితులను అలాగే అప్పట్లో ఉన్న సామాజిక ఆర్థిక పరిస్థితులను సమన్వయం చేస్తూ పూర్తి దాయకమైన వ్యాసం రాశారని ఎస్వో టు జిఎం రమాదేవిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా బీసీ ఉద్యోగుల సంక్షమ సంఘం ఉపాధ్యక్షుడు , ఐటీ విభాగం అధికారి జి శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది గోసిక మల్లేష్, సంధ్య, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ జాబితా అవకతవకలు సవరించాలి

**మున్సిపల్ ఎన్నికల బహిష్కరణ కు పిలుపు**

**అదిలాబాద్ ఎంపీ గెడం నగేష్ ధర్నాలో వెల్లడి**

**ఖానాపూర్ జనవరి 5( ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టణంలోని ఓటరు జాబితాలో అవకతవకలు జరిగాయి అంటూ పలు పార్టీలు ఖానాపూర్ పట్టణంలో ధర్నా నిర్వహించారు మద్దతుగా పార్లమెంట్ సభ్యులు నగేష్ పాల్గొని ఒక తోకలు వెంటనే సవరించాలని లేనిపక్షంలో పలు పార్టీల అభ్యర్థన మేరకు మున్సిపల్ ఎన్నికల బహిష్కరణకు పిలుపునిచ్చారు ఖానాపూర్ పట్టణంలో ఇటీవలే మునిసిపల్ శాఖ కార్యాలయంలో పట్టణంలోని 12 వార్డులకు చెందిన ఓటరు ముసాయిదాను నోటీసు బోర్డుపై ఉంచారు. 12 వార్డులో ఓటర్ల జాబితా గందరగోళంగా ఉండడంతో బిజెపి, యంఐఎం న్యూ డెమోక్రసీ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఓటర్ ముసాయిదాపై మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ కు ఓటర్ల తప్పులను ఆధారాలతో సహా నిరూపిస్తూ వాటిని సరిచేయాలని వినతి పత్రాలను అందజేశారు. 12 వార్డులో ఒక వార్డులోని ఓటర్లను మరో వార్డులో చేర్చారని, ఒక్కొక్క ఓటర్ను రెండేసి వార్డులో చేర్చాటం . నిర్మల్ నియోజకవర్గం తోపాటు ఖానాపూర్ గ్రామీణ ప్రాంతాల్లోని పలు గ్రామాలకు చెందిన ఓటర్లను ఖానాపూర్ పట్టణ ముసాయిదాలో చేర్చడంతో గత మూడు రోజుల గా గందరగోళం నెలకొంది. ఖానాపూర్ 12 వార్డుల హద్దులు మార్చారనివాటిని సరిచేయాలని డిమాండ్ చేస్తూ



సోమవారం ఖానాపూర్ పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద బిజెపి, ఎంఐఎం, న్యూ డెమోక్రసీ మాస్ లైన్ ల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించగా అదిలాబాద్ పార్లమెంటు సభ్యులు నగేష్ నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు రితీష్ రాథోడ్ తో కలిసి మద్దతు తెలిపి మాట్లాడారు ఖానాపూర్ లో కొందరు నాయకులు మున్సిపల్ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఓటర్ల ముసాయిదా హద్దులు మార్చి వారికి అనుకూలంగా తయారు చేసుకున్నారని దీన్ని మున్సిపల్ శాఖ అధికారులు శాస్త్రీయంగా తయారు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల శ్రీనివాస్ కీర్తి మనోజ్ అంకం మహేందర్, ఉపేందర్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి నందిరామయ్య, పట్టణ నాయకులు కొండాడి గంగారావు తదితరులు ధర్నాలో పాల్గొన్నారు



## ఎంపీ నగేష్ చేతుల మీదుగా బిర్నంది హై స్కూల్ కరాటే విద్యార్థులకు మెడల్స్ బహుకరణ

**ఖానాపూర్ జనవరి 5 (ప్రజాజ్యోతి ) :** ఖానాపూర్ మండలంలోని బీర్ నంది హై స్కూల్ విద్యార్థులు కరాటేలో ప్రతిభ కనబరిచిన వాళ్లకి ప్రశంస పత్రాలు మెడల్స్ ని అదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గడం నగేష్ సోమవారం అందజేశారు డిసెంబర్ 23న హైదరాబాద్ సరూర్నగర్ ఎల్బీనగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన కరాటే పోటీల్లో బిర్నంది హైస్కూల్ విద్యార్థులు రికార్డ్ సాధించారని మాస్టర్ మనోహర్ తెలిపారు ఈ మేరకు పార్లమెంట్ సభ్యులు గడం నగేష్ తోపాటు జిల్లా బిజెపి అధ్యక్షులు రతీష్ రాథోడ్లు విద్యార్థులతో పాటు మాస్టర్ను అభినందించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెట్టం రాధా చంద్రశేఖర్ ప్రధానోపాధ్యాయులు జివిఎల్ లక్ష్మ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# అమ్మను ఆశ్రయిస్తేనే అమృతఫలితాలు

**ధేవనాథ జీయ్యర్ స్వామి వెల్లడి**

**ఖానాపూర్ జనవరి 5 (ప్రజా జ్యోతి):** గోదమ్మ అందించిన వ్రతం ఆచరించి అమ్మను ఆశ్రయిస్తే ఆధ్యాత్మిక ఫలాలు అనుభవించ వచ్చని శ్రీశ్రీ ధేవనాథ జీయ్యర్ స్వామి అన్నారు. ధనుర్మాస వైభవం, ప్రజ్ఞా తరగతులను సమాజానికి చేరువచేయడంలో భాగంగా ఆదివారం రాత్రి నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని గోదాకృష్ణ మందిరం సందర్శించి అనుగ్రహ భాషణం చేశారు. జన్మను అందించిన అమ్మలానే ఈ గోదమ్మ మనందరిని సంరక్షిస్తుందని వివరించారు. ఆచార్యుల అనుగ్రహం, భాగవతోత్తముల సాంగత్యంతో గోదాదేవి ప్రేమకు పాత్రులం ఎలా కావాలో స్పష్టం చేశారు. ఈ ఆలయం నిర్మాణం చిన్నదైనా సుందరంగా వుందని భక్తి పెద్దదిగా వుండా లన్నారు. ఆధ్యాత్మిక మార్గంలో నడిస్తే మానసికంగా దృఢమ



వుతామని పేర్కొన్నారు. సమాహిత పనులు చేయాలని సూచించారు. తిరుప్పావై వ్రతం శ్రద్ధసాక్షులతో చేస్తున్న గోష్టిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వొద్దిపర్తి వెంకటరమణాచార్య నాయకులు కొత్తపల్లి సురేష్, జలంధర్ డాక్టర్ రాము గోదాగోష్టి సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

## గుండె పోటుతో కానిస్టేబుల్ మృతి



**ఇచ్చోడ, జనవరి 5, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ లో విధి నిర్వహ ణలో ఉన్న కానిస్టేబుల్ రాథోడ్ విలాస్ (35) సోమవారం ఉద యం గుండె పోటుతో మృతి చెందారు. 2012 బ్యాచ్ కు చెం దిన రాథోడ్ విలాస్ ఇచ్చోడ మండల కేంద్రంలోని తన అద్దె ఇంట్లో నుండి విధులకు వెళ్లే క్రమంలో ఒక్క సారిగా చాతి నొప్పితో బాధపడుతూ గుండె పోటు రావడంతో వెంటనే కుటుంబ సభ్యులు ఇచ్చోడ నుండి ఆదిలాబాద్ రిమ్స్ కు తరలిస్తుండగా మార్గ మధ్య లో మృతి చెందారు. మృతి చెందిన రాథోడ్ విలాస్ కు భా ర్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. సొనాల మండలం మారుమూ ల గ్రామానికి చెందిన కానిస్టేబు ల్ ఆకస్మికంగా మృతి చెందడం పట్ల ఎస్పీ దిగ్భ్రాంతి వ్యక్తం చే శారు. పోలీస్ శాఖకు ఆయన మృతి తీరని లోటని అన్నారు. ఆ తర్వాత ఎస్పీ అఖిల్ మహ జన్ సొనాల మండలం సంప త్ నాయక్ తండలో జరిగిన కానిస్టేబుల్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మృతి చెందిన కా ని స్టేబుల్ భౌతిక కాయానికి పుష్పగుచ్చం వేసి నివాళుల ర్పించారు.తక్షణ సహాయార్థం రూ. 30 వేలు కుటుంబానికి అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులను ఎస్పీ ఓదారుస్తూ కుటుంబానికి అండగా ఉంటా నని భరోసా ఇచ్చారు. ఈ కా ర్యక్రమం లో సిఐలు డి. గురు స్వామి, ఎం. ప్రసాద్ లు కూడా పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీలలో జిల్లా గాయకులు సత్తా చాటాలి



**కలెక్టర్ అభిలాష అభినవ్**

**జాతీయ స్థాయి యువజన ఉత్సవాల పోటీలకు ఎంపికైన వారిని అభినందించిన జిల్లా కలెక్టర్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 5 ,( ప్రజాజ్యోతి ):** జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాల పోటీల్లో ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన జిల్లాకు చెందిన విద్యార్థులను కలెక్టర్ అభిలాష అభినవ్, కలెక్టరేట్లోని తన చాంబర్లో సోమవారం అభినందించారు. యువజన ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన పాటల పోటీలలో విద్యార్థులు, ఏ. మంజుల, ఎస్. కావ్య, టి శ్రుతి అనుష్క,



టి. సాత్విక, సాయి కృప, బి. గంగామణి, ఆర్. శ్రీనిధి, పి. శివప్రసాద్, ఎస్. బ్రహ్మయ్య ల బృందం ఉత్తమ ప్రతిభ కనబరిచింది. వీరు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని కలెక్టర్ అభినందించారు. ఢిల్లీలో జరగబోయే జాతీయ స్థాయి పాటల పోటీలలో సత్తా చాటి, జిల్లా పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. వారికి శు భాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## ఎంపీ నగేష్ సమక్షంలో బిజెపిలో చేరిన శ్రీ రామ్ నగర్ యువత

**ఖానాపూర్ జనవరి 5 (ప్రజా జ్యోతి ):** అదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గడం నగేష్ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ మండల పర్యటన సందర్భంగా సోమవారం ఖానాపూర్ పట్టణంలో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా శ్రీరామ్ నగర్ కు చెందిన గుమ్మల అశోక్



ఆధ్వర్యంలో వందమందికి యువత మహిళలు పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల పట్టణ అధ్యక్షులు ఉపేందర్ కీర్తి మనోజ్ నాతో పాటు నాయకులు ఆకుల శ్రీనివాస్ అంకమ్మహేందర్ రవీందర్ రెడ్డి కస్తూరి మహేందర్ నాయని సంతోష్ అనిల్ రావు సురేందర్ శ్రవణ్ అజయ్ నారాయణ రవీందర్ సందీప్ ప్రశాంత్ శేఖర్ సాయి మురళి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరాలి

**జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు రితేష్ రాథోడ్**



**ఖానాపూర్ డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి ) :** రానున్న రోజుల్లో జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేయాలని నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు రితీష్ రాథోడ్ అన్నారు బుధవారం ఖానాపూర్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల సమావేశం నిర్వహించారు పార్టీ కార్యకర్తలు ఎంత ఏకమై అభ్యర్థుల గెలుపులకు కృషి చేయాలని కోరారు కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్ జిల్లా ప్రధానకార్యదర్శి రవీందర్ రెడ్డి, మాదిరే శ్రీను, పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్, మహిళా మోర్చా నాయకురాలు బొప్పరపు సత్యవతి గోలి మాధవీలత సీనియర్ నాయకులు అనిల్ రావు కొండవేణి రమేష్ దాసరి శ్రీనుమేకల నరసయ్య,సుధాకర్ శ్రవణ్,నారాయణ, అజయ్, సందీప్, ప్రశాంత్,అసం సాయి, అన్నపెన్న శేఖర్,పంబల ప్రశాంత్,భీమన్న, మహేష్,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు అనంతరం మున్సిపాలిటీ ఎన్నికల్లో అడ్డదారిన గెలిచేందుకు అడ్డదరణ నమోదు చేసుకున్న వారి ఓటు హక్కునుగుర్తించి ఓటర్ జాబితా నుంచి తొలగించాలని ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ కు వినతి పత్రం అందజేశారు

# మండల స్థాయి క్రీడా ఎంపికల పోటీలు ప్రారంభం



**సారంగాపూర్, జనవరి 05,ప్రజా జ్యోతి :** మండల స్థాయి కోకో,కబడ్డీ, వాలీబాల్ క్రీడా ఎంపికల పోటీలు చించోలి బీ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమాన్ని చించోలి బి గ్రామ సర్పంచ్ వన్నెల సాయన్న జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మహేందర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునిందర్ రాజు, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వన్నెల సాయన్న మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడా ప్రతిభకు అపార అవకాశాలు ఉన్నాయని అన్నారు. విద్యార్థులు క్రీడలను కేవలం పోటీలుగా కాకుండా, ఆరోగ్యకరమైన జీవన విధానంగా అలవాటు చేసుకోవాలని సూచించారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, సహనం, జట్టు భావన పెంపొందుతాయని, గ్రామ పంచాయతీ తరఫున పాఠశాల అభివృద్ధికి, క్రీడా సౌకర్యాల మెరుగుదలకు పూర్తిస్థాయి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. మండల విద్యాశాఖ అధికారి మహేందర్ మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడలు సమానంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని, క్రీడల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునిందర్ రాజు మాట్లాడుతూ, మండలంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు న్యాయమైన అవకాశాలు కల్పిస్తూ క్రీడా ఎంపికలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీల ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను జిల్లా స్థాయి క్రీడా పోటీలకు పంపించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, క్రీడా ఉపాధ్యాయులు మండల గేమ్స్ ఇంచార్జి పీడీ అన్నపూర్ణ, జమున, పాఠశాల ఉపాధ్యాయులు సాయన్న, చంద్రయ్య, శంకర్,రవిరాజు,మహేశ్వర్, సునీత , పోసాని విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వ్యక్తిత్వ వికాసానికి పుస్తక పఠనం పునాది

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**కాలమేఘం-కవిత సంపుటి**

**పుస్తకాన్ని ఆవిష్కరణ**




**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 5, (ప్రజా జ్యోతి) :** నిత్యా జీవన శైలిలో వ్యక్తిత్వ వికాసానికి పుస్తక పఠనమే పు నాది అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం పట్ట ణంలోని బంగారుగూడ ఆదర్శ పాఠశాలలో జరిగిన కాలమే ఘంట కవిత సంపుటి పుస్తకా విష్కరణ కార్యక్రమానికి ఆయ న ముఖ్య అతిథిగా హాజరై ఆ విష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లా డుతూ వ్యక్తిత్వ వికాసానికి పు స్తక పఠనకు పునాది అని, ప్రతి ఒక్కరు పుస్తక పఠనాన్ని అల వరచుకోవాలని అన్నారు. వి ద్యార్థులు పరిజ్ఞానాన్ని అందిం చే పుస్తకాలతో పాటు ప్రముఖు ల చరిత్రలను చదవాలన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి అన్ని పాఠశాలల్లో గ్రంధాలయా లు, రీడింగ్ రూంల ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుం దన్నారు. గ్రంథలయాలకు వె ళ్లి చదువుకునే సంస్కృతిని అలవర్చుకోవాలని, చెడు అల వాట్లకు దూరంగా ఉండాలని, ప్రతి విద్యార్థి లక్ష్యన్ని నిర్దేశిం చుకొని ఉన్నత స్థాయికి ఎదగా లన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటిం చాలని, ప్రమాద రహిత జిల్లా గా తీర్చిదిద్దేందుకు సహకరిం చాలని కోరారు. ఈ సందర్భం గా పాఠశాల విద్యార్థులు ప్రద ర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలు అందరిని అలరించా యి. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, గ్రంథలయ సంస్థ చైర్మెన్ ఏం. నర్సయ్య, మాజీ డైరీ చైర్మెన్ లోక భూమారెడ్డి, పలువురు రచయితలు నారాయణ, సం తోష్, బాలన్న, ప్రధానోపాధ్యా యులు రాజశేఖర్, పుస్తక ర చయిత చిందం ఆశన్న, విద్యా ర్థులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్‌కు నూతన సంవ త్సర శు భాకాంక్షలు తెలిపిన ప్రత్యేక పాఠశాల విద్యార్థులు

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 5,( ప్రజా జ్యోతి):** నూతన సంవత్సరంఒ2026 సందర్భంగా విజ్ఞాన్ ప్రత్యేక పాఠశాలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం జిల్లా కలెక్టర్ రాజర్షి షా కు సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, చదువులో మరింత రాణిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో చదివి, సమాజానికి ఉపయోగ పడే మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వం విద్యార్థులకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయ కమని పాఠశాల ఉపాధ్యాయులుఅబ్రీశ్రీలు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో విజ్ఞాన్ ప్రత్యేక పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన మండల సర్పంచు లకు సన్మానం



**సారంగాపూర్, జనవరి 05,ప్రజా జ్యోతి:** నూతనంగా ఎన్నికైన 32 గ్రామపంచాయతీ సర్పంచులకు ఎంపీడీవో లక్ష్మీకాంత రావ్, ఎంపీ ఓ అజీజ్ ఖాన్, సూపర్డెంట్ రైతు వేదిక ప్రాంగణంలో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సంక్షమ పథకాలు అర్హులైన వారికి అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్ సంధ్యారాణి,ఎంపీవో అజీజ్ ఖాన్, ఏఈఓ అరుణ్, పంచాయతీరాజ్ ఏఈ వేణు,ఏపీఎం మాధురి, ఏపిఓ పోశెట్టి, పంచాయతీ సెక్రటరీ, జీపిఓస్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

**ఈవీఎం గోదాం భద్రతపై జిల్లా కలెక్టర్ తనిఖీ**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 5, (ప్రజా జ్యోతి):** ఈ వీ ఎం గోదాం భద్రత నిర్వా హణకు సంబంధించిన ఏర్పా ట్లు పకడ్బందీగా నిర్వహించా లని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అ ధికారులను ఆదేశించారు. సో మవారం స్థానిక శాంతి నగర్ లోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషి న్ల (ఈవీఎంలు) భద్రపరిచే గో దాంను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి నెలా నిర్వ హించే సాధారణ తనిఖీల్లో భాగంగా గోదాంను సందర్శిం చిన కలెక్టర్, అక్కడి భద్రతా ఏ ర్పాట్లు, సీసీ కెమెరాల పని తీ రు, ఈవీఎంలపై ఉన్న సీల్‌ల స్థితి, ప్రవేశ, నిష్క్రమణ రిజిస్ట ర్లు తదితర అంశాలను నిశితం గా పరిశీలించారు. ఈ వీ ఎంల భద్రతలో ఎలాంటి లోపాలకు తావు లేకుండా అన్ని జాగ్రత్త లు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచిం చారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజ ల్లో విశ్వాసం పెంపొందించడం లో ఈవీఎంల సంరక్షణ కీలక మని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకా ల ప్రకారం గోదాంలో నిర్వహణ ఉండాలని, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యన్ని సహించ బోమని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఎన్నికల విభాగం ప ర్యవేక్షకురాలు పంచపూల, సం బంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర సహకార బ్యాంకును సందర్శించిన జిల్లా కలెక్టర్

**ఆదిలాబాద్ బ్యూరో,జనవరి 5, (ప్రజా జ్యోతి):** సోమవారం సాయంత్రం పట్ట ణంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ (డిసిసిబి) ను సోమ వారం సాయంత్రం జిల్లా కలెక్టర్, డిసిసిబి ప్రత్యేక అధికారి రాజర్షి షా సందర్శిం చారు. ఈ సందర్భంగా బ్యాం కులో అందిస్తున్న సేవలు, సి బ్బంది పనితీరు, ఖాతాదారు లకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఇతర పరిపాలన సంబంధిత అంశాలపై అధికారులతో సమీ క్ష నిర్వహించారు. బ్యాంకు సేవలను మరింత సమర్థవం తంగా ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని సూచన లు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి సీఈఓ సూర్యప్రకాష్, డీజీఎంలు వెంకటస్వామి, భీ మేందర్,



అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆత్మరామ్‌తో పాటు ఇతర అ ధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు కచ్చితంగా పాటించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 5, (ప్రజా జ్యోతి):** రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ఉ2026లో భాగంగా సోమవా రం రవాణా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ కూడలిలో ని ర్వహించిన అవగాహన కార్యక్ర మంలో జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్‌తో కలిసి కలెక్టర్ హీలి యం బెలూన్ ను గాలిలోకి ఎ గురవేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ జిల్లాలో రో డ్డు ప్రమాదాలను తగ్గించి ప్ర మాదరహిత ప్రయాణాలు అం దించాలనే లక్ష్యంతో రహదారి భద్రతపై వినూత్న కార్యక్రమా లు చేపడుతున్నామని తెలి పారు. రోడ్డు భద్రత అనేది ఒ క్క ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామా జిక బాధ్యత అని స్పష్టం చేశా రు. ద్విచక్ర వాహనదారులు త ప్పనిసరిగా హెల్మెట్ ధరించాల ని, నాలుగు చక్రాల వాహనా లు నడిపే వారు సీట్‌బెల్ట్ విని యోగించాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణా పాయానికి దారి తీస్తుందని హె చ్చరించారు. ముఖ్యంగా తల్లి దండ్రులు మైనర్లకు వాహనా లు అప్పగించకూడదని, ఇది చట్టరీత్యా నేరమే కాకుండా ప్రమాదాలకు ప్రధాన కారణ మవుతుందని అన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు



ప్రమాదాలు ఎక్కువగా జరిగే హాట్‌స్పాట్‌లను గుర్తించి అక్కడ స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేశామని తెలిపారు. వాహనదారుల భద్ర త కోసమే నిరంతరం డ్రంక్ అం డ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తు న్నామని, ప్రతి ఒక్కరు హెల్మె ట్, సీట్‌బెల్ట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు. అనంతరం రోడ్డు భద్రత నియమాలపై ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్ట ర్, అధికారులు ఫోటోలు దిగా రు. ఈ సందర్భంగా రోడ్డు భద్ర త నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు క లెక్టర్ రాజేశ్వర్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, సీఐ సునీల్, ఇన్‌స్పెక్టర్లు హరీంద్ర కుమార్, ప్రదీప్, రవాణా, పోలీస్ శాఖల అధికారులు, సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో,జనవరి 5, (ప్రజా జ్యోతి):** విద్యారంగ అభివృద్ధికి ప్రభు త్వం అనేక చర్యలు తీసుకుం టుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం స్థా నిక విద్యానగర్ ఎస్సి వసతి గృహంలో వాటర్ ప్లాంట్, గ్రీస ర్ లను ప్రారంభించి బ్లాంట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ చదువు పై శ్రద్ధ వహించి, పదవ తరగతి విద్యార్థులు వం ద శాతం ఉత్తీర్ణత సాధించాల ని అన్నారు. విద్యార్థులు ఉ న్నత విద్య అభ్యసించేలా ప్రో త్సహించాలని, నిరంతరం పర్యవేక్షంచాలని ఉపాధ్యా



యులను ఆదేశించారు. వసతి గృహాల్లో అవసరమైన సౌక ర్యాలు కల్పించి, విద్యారంగ అ భివృద్ధికి ప్రభుత్వం అనేక చ ర్యలు తీసుకుంటుందని, భోజ నంలో మెనూను అమలు చే స్తూ పౌష్టిక ఆహారం అందిస్తుందని, నిష్ణాతులైన ఉపాధ్యా యుల ద్వారా గుణాత్మక వి ద్యను అందించడం జరుగు తుందని తెలిపారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడారంగంపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ఆయా రంగాల లో ప్రోత్సహించి ఉన్నత స్థా యికి ఎదిగేలా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్లు శ్యామలాదే వి, రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ స లోని చబ్రా, షెడ్యూలు కుల అభివద్ధి శాఖ అధికారిని బి. సునీత ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా ఎన్నికైన జిల్లా సార్‌మెడి సర్పంచ్‌లను ఘనంగా సన్మానించిన కోసూపటేల్ గూడ గ్రామస్థులు

**సిరికొండ, జనవరి 5, (ప్రజా జ్యోతి):** ఏకగ్రీవంగా ఇటీవల ఎన్నికైన జిల్లా సార్ మెడి తో డోసం అ మృత్ రావు తో పాటు మండ లంలోని పలువురు సర్పంచ్ లను కోసుపటేల్ గూడ గ్రామ స్తులు ఘణంగా సన్మా నించా రు. రాయిగూడ సర్పంచ్ పేం దూర్ లక్ష్మణ్ రావు, రిమ్మ స ర్పంచ్ పెందూర్ జంగుబాయి, గుణవంత్ పటేల్ లను ఏకగ్రీ వంగా ఎన్ని కైన సందర్భంగా సోమవారం సిరికొండ మండ లంలోని కోసూపటేల్ గూడ గ్రామంలో ఘనంగా స్వాగతం పలికి శాలు వాలతో సన్మానిం చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షులు కుంరం యాదవ్ రావు, మాజీ ఎంపీపీ పేందుర్ అమృత్ రావు, కుం రం భీం ఆశయ సాధన కమిటీ అధ్యక్షులు, విద్యార్థి సంఘము అధ్యక్షులు పెందుర్ మహేంద ర్, జంగు, వెంకటేష్, గ్రామ ప టేల్, కుంరం రావుజీ, గ్రామస్తు లు తదితరులు పాల్గొన్నారు.

## గురవే సర్వ లోకాణం

**గురువును మించిన ప్రత్యమ్నయం లేదు**

**గురువులను గౌరవిచలేని సమాజం లేదు**

**నిర్మల్, జనవరి 05 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ దర్శనం భోజన్న గత నెలలో పదవి విరమణ పొందిన ఇద్దరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. జిల్లాలో పదవి విరమణ పొందిన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీర్బా పాటిల్, ముత్తన్న లను వారి పదవీ విరమణ సందర్భంగా జిల్లా విద్యాశాఖ తరఫున విద్యాశాఖ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయ సంఘం నేతలు విద్యా శాఖ సిబ్బంది సమక్షంలో శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ దర్శనం భోజన్న మాట్లాడుతూ మంచి సమాజ నిర్మాణానికి గురువులే కారణమని, గురువులను గౌరవించలేని సమాజం ఏ మాత్రం ప్రగతి సాదించలేదని ఆయన అన్నారు. ఏ కాలంలోనైనా గురువుకు ప్రత్యామ్నాయం లేదని, గురువు యొక్క గౌరవం ఎప్పటికీ తగ్గదని, ప్రస్తుత సమాజం గురువును చూసే దృష్టి కోణం లో మార్పు ఉందని, కానీ గురువుకు ఎప్పటికీ గౌరవం, ఆదరణ తగ్గవని ఆయన తెలియజేశారు. తాను ఇలా ఎదగడానికి గురువులే కారణం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ పర్యవేక్షకులు, విద్యాశాఖ సమన్వయ కర్తలు, పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు మరియు విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# అడెల్లి మహాపోచమ్మ ఆలయంలో ఇష్టారాజ్యం

**సమయపాలన పాటించార**

**గుట్కా, మద్యం సేవించి గర్భ గుడిలో విధులు**

**సారంగాపూర్, జనవరి 05,ప్రజా జ్యోతి:** మండలంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రం అడెల్లి మహా పోచమ్మ ఆలయ అధికారుల నిర్లక్ష్యం వల్ల భక్తుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా వ్యవహరిస్తున్నారని,నిర్లక్ష్యపు సమాధానాలతో భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే సోమవారం మంచి రోజు ఉందని వాహన పూజ కోసం ఓ భక్తుడు 4.26 నిముషాలకు అడెల్లి పోచమ్మ దేవస్థానానికి వచ్చాడు.ఆలయ సిబ్బంది లేరని ఉన్న క్లర్క్ అడుగుతే నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని అన్నారు.పరిచయం ఉన్న వల్లకే గర్భగుడి లోకి వెళ్ళానిస్తున్నారని, గుట్కా, మద్యం సేవించి గర్భ గుడిలో విధులు నిర్వహిస్తున్న రని వారిపై చర్యలు తీసుకోరా అంటూ ఆవేదన వ్యకం చేస్తున్నారు.ఆలయ అధికారులు పర్యవేక్షణ లోపలో దేని కారణమో కానీ ప్రసిద్ధి పుణ్యక్షేత్రాన్ని పట్టించుకునే వారు లేరని భక్తులు



మండిపడుతున్నారు.ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ఆలయాన్ని పరిరక్షించాలని, లేని యెడల స్థానిక ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి,దేవాదాయ శాఖ మంత్రికి, కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని అమ్మ వారి భక్తులు అన్నారు.

# రక్తదాత.. ప్రాణదాత

**బోథ్,జనవరి 5 ( ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండలం కోర్టికల్ గ్రామానికి చెందిన ఆత్రం జ్యోతిరామ్ కాశీరం సెక్రటరీ సోదరుడు తీవ్ర రక్త హీనతతో బాధపడుతూ 3.5గ్రాములు రక్తం ఉందని ప్రాణానికి ప్రమాదం అని నిర్మల్ ఏరియా ఆసుపత్రి లో డాక్టర్స్ చెప్పడం తో 'బాంపాజిటివ్ రక్తం ఎక్కడ దొరకక పోవడంతో అది తెలుసుకొని యువనాయకులు మర్లపెల్లి ఉప సర్పంచ్ తలంపుల రమేష్ నిర్మల్ ఏరియా ఆసుపత్రి కి వెళ్లి రక్త దానం చేశారు. వారికి పేషెంట్ కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.



# గ్రీవెన్స్ డే ద్వారా ప్రజా సమస్యలకు పారదర్శకంగా తక్షణ పరిష్కారం

**నిర్మల్, జనవరి 05 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు



సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు.

# నియోజకవర్గంలో విద్యా సమస్యలు తీర్చాలి

**ఖానాపూర్ పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి**

**శాసనసభలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్**

**ఖానాపూర్ జనవరి 5( ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ గిరిజన నియోజకవర్గంలో కొత్త విద్యాలయాలు విద్యాసంస్థల బోధన ఇతర సిబ్బంది కొరత తీర్చాలని అలాగే నియోజకవర్గ కేంద్రమైన ఖానాపూర్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని శాసనసభ్యులు బొజ్జపటేల్



అసెంబ్లీలో ప్రస్తావించారు ఖానాపూర్ మండలంలో ప్రతి సంవత్సరం 2వేల మంది ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీ కళాశాల సౌకర్యం లేక పక్కా మండలాలకు పక్క జిల్లాలకు చేరి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శాసనసభలో వివరించారు అలాగే ఆదిలాబాద్ జిల్లాలో బీఈడీ కళాశాల లో అధ్యాపకుల సిబ్బంది కొరతతో పాటు ఆశ్రమ జ్యోతిబాపూలే పాఠశాలలో సైతం సి ఆర్ టి లను నియమించాలని ప్రక్క రాష్ట్రాల్లో జీవోల ఆధారంగా విద్యాశాఖలో పనిచేస్తున్న బోధన సిబ్బందిని రెగ్యులర్ చేసేందుకు చొరవ చూపాలని సందర్భంగా కోరారు

# ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

**బోథ్, జనవరి 5 (ప్రజా జ్యోతి):** వలసల నివారణకు, పేదరిక నిర్మూలనకు, గ్రామీణ పేదల ఉపాధి కోసం 2005లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని, బోథ్ మండల పరిధిలోని ధన్నూర్ బి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎల్మా రోహిణి-వినయ్ రెడ్డి అధ్యక్షతన పాలకవర్గం ఏకవాక్య తీర్మానం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎల్మరోహిణి-వినయ్ రెడ్డి మాట్లాడుతూ పాత పద్ధతిలోనే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి నిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 90% మరియు 10% కేటాయించాలని, దేశ స్వాతంత్ర్యం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన జాతిపిత మహాత్మా గాంధీ పేరు మీద పథకాన్ని అలాగే కొనసాగించాలని, విబి జీ రాం జీ చట్టంలో అనేక లోపాలు ఉన్నాయని, వాటిని సవరించాలని డిమాండ్ చేశారు.మొదటిసారి గ్రామ పంచాయతీ జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్న సమస్యలు, మౌలిక వసతులు కల్పన, మురుగునీటి నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటుకు సంబంధించి పలువురు వార్డు మెంబర్లు సమావేశంలో సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శిరీష, ఉప సర్పంచ్ కారం సుజాత, వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు



# తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత దురదృష్టకరం

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 5,( ప్రజా జ్యోతి):** తెలంగాణ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత దీన స్థితికి దిగజారిందని, దురదృష్టకరంగా మారిందని ఆదిలా బాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ వాపోయారు. ఆంధ్రప్రదేశ్ నుం డి విడిపోయిన సమయంలో తెలంగాణ రాష్ట్రం మిగులు బఐబిక్రీశ్రీ డ్జెట్తో ఏర్పడిందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బలంగా ఉండే దని అయితే, ప్రస్తుతం పరిస్థితి అత్యంత దీన స్థితికి, దురదృష్ట కరంగా మారిందని ఆయన పే ర్కొన్నారు. గత 10 సంవత్స రాలు బీఆర్ఎస్ ప్రభుత్వం పా లన కొన సాగించిందని, ప్రస్తు తం కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలో ఉందని,అయినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం ఆర్థిక వ్యవ స్థను సమర్థవంతంగా నిర్వ హించడంలో విఫలమై, ప్రభు త్వ ఉద్యోగుల జీతాలు కూడా సక్రమంగా చెల్లించలేని పరిస్థితి నెలకొందని అన్నారు. ముఖ్యం గా సుమారు 40,000 మంది రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు త



మకు రావలసిన పెన్షన్, గ్రాట్యుటీ తదితర రిటైర్మెంట్ లాభాలు ఇంకా పెండింగ్లో ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. జీవితాంతం ప్రభుత్వ సేవలు అందించిన, రిటైర్డ్ ఉద్యోగులకు వారి హక్కైన లాభాలు చెల్లించ క పోవడం అన్యాయం అని అన్నారు. ఈ ఆలస్యం వల్ల వారు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. భారతీయ జనతా పార్టీ (బీజే పీ) తరఫున, కాంగ్రెస్ ప్రభు త్వం వెంటనే పెండింగ్లో ఉన్న జీతాలు, రిటైర్మెంట్ లాభాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యను 15 రో జుల్లో పరిష్కరించకపోతే, బీజే పీ పార్టీ తరఫున ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల తరఫున తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడ తామని స్పష్టం చేస్తు న్నామ న్నారు.

# నాగోబా జాతరకు పటిష్ట ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 5, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లోని చారి త్రక నాగోబా దేవాలయంలోఈ నెల 18 నుంచి 25 వరకు నిర్వ హించనున్న నాగోబా జాతరకు పటిష్టమైన ఏర్పాట్లు చేపడు తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజార్షి షా తెలిపారు. సోమవారం నా గోబా దేవాలయాన్ని జిల్లా కలె క్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్ లు కలిసి సందర్శించారు. ఈ సందర్భం గా ఆలయంలో ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అనంతరం నాగోబా జాతర, దర్బార్ ఏర్పా ట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించా రు.అనంతరం ఈ నెల 18 నుం చి 25 వరకు నాగోబా జాతర నిర్వహించనున్న నేపథ్యంలో, నాగోబా ఆలయంలో జిల్లా కలె క్టర్, ఐటీడీఏ పీఓ లకు ఆల య కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేసి అధికారికంగా ఆహ్వానించారు. ఈ సంద ర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా లక్షలాది మంది భ క్తులు నాగోబా జాతరకు తర లివస్తారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండాఅన్ని మౌలిక సదుపాయాలు కల్పిం చేందుకు జిల్లా యంత్రాంగం స మన్వయంతో పనిచేస్తోందని తెలిపారు. గతంలో మంజూరై న తాత్కాలిక, శాశ్వత నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైనట్లు చెప్పా రు. జాతర ప్రారంభానికి ముం దే అన్ని పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. నాగోబా జాతరలో శాశ్వతంగా ఏర్పా టు చేసే మౌలిక సదుపాయాల నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ తెలిపారు. తాత్కాలి కంగా భక్తులకు అవసరమైన ఏర్పాట్లు, అలాగే శాశ్వత ని ర్మాణ పనుల కోసం విడుదలైన నిధులను సకాలంలో, లక్ష్యాల కు అనుగుణంగా వినియోగిం చి పనులను వేగవంతం చే యాలని సూచించారు. నాగో బా జాతర ఏర్పాట్లు, భక్తుల మౌలిక సదుపాయాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం ప ర్యవేక్షణ కొనసాగుతోందని పే ర్కొన్నారు. జాతరకు వచ్చే భ క్తుల కోసం తాగునీరు, పారిశు ధ్యం, విద్యుత్ సరఫరా, తా త్కాలిక మరుగు దొడ్లు, వి శ్రాం తి కేంద్రాలు పటిష్టంగా ఏర్పా టు చేయాలని అధికారులకు సూచించారు. జాతర ప్రశాం తంగా నిర్వహించేందుకు పటి ష్టమైన పోలీసు బందోబస్తు ఏ ర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ముంద స్తు చర్యలు తీసుకోవాలని ఆ దేశించారు. ఐటిడిఏ, పోలీస్, వైద్యారోగ్య శాఖ, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని కలె క్టర్ స్పష్టం చేశారు. ఈ సంద ర్భంగా ఐటీడీఏ పీఓ మాట్లాడు తూఅబశ్రీశ్రీ గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన నాగోబా జా తరను అత్యంత వైభవంగా ని ర్వహించేందుకు ఐటీడీఏ ఆ ధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీ సుకుంటున్నామని తెలిపారు.అబశ్రీశ్రీ ఈ నెల 18న మహాపూజ, 22 న దర్బార్ నిర్వహణ నేపథ్యం లో జాతర ప్రాంగణం, దర్బార్ హాల్, గోవాడ్, కోనేరు ప్రాంతా లను కలెక్టర్, పీఓ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆల య కమిటీ చైర్మన్ మెస్రం ఆనం ద్ రావు, సభ్యులు దేవురావు, వెంకట్ రావు, తుకారాం, స ర్పంచ్ మెస్రం శేకు, పూజారి, సంబంధిత శాఖల అధికారు లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్‌లో జిల్లా అధికా రుల అసోసియేషన్ కార్యాలయం ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 5, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జి ల్లా అధికారుల అసోసియే షన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశా రు.సోమవారం జిల్లా కేంద్రం లోని ఓల్డ్ మున్సిపల్ భవనం లో ఏర్పాటు చేసిన జిల్లా అధి కారుల అసోసియేషన్ కార్యా లయాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు.ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్లు శ్యా మల దేవి, రాజేశ్వర్, శిక్షణ కలె క్టర్ సలోని చబ్రా, జిల్లా అధికా రులు మనోహర్, రవీందర్, సు నీత కుమారి, మిల్కా, శ్రీనివా స్, రామారావు, గణేష్, జై సిం గ్ రాథోడ్ తదితరులు పాల్గొ న్నారు.

# మృత్యుఘోషకు కారణమవుతున్న రహదారి

**నిర్మల్ బైంసా టోల్ ప్లాజా మధ్య తరుచు ఆక్సిడెంట్లు**

**జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఆమ్ ఆద్మీ పార్టీ ఫిర్యాదు**



**నిర్మల్, జనవరి 05 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ – బైంసా జాతీయ రహదారిపై టోల్ ప్లాజా ఏర్పాటు చేసినప్పటి నుండి జరుగుతున్న వరుస ప్రమాదాలు, వందలాది మరణాలపై సమగ్ర విచారణ జరపాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం నిర్మల్ జిల్లా కలెక్టర్ కి, జిల్లా ఎస్పీ కి ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హైదర్ ఆధ్వర్యంలో విడివిడిగా వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సయ్యద్ హైదర్ మాట్లాడుతూ, టోల్ వసూళ్లు ప్రారంభమైన నాటి నుండి ఈ రహదారి మృత్యుదారిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెల్లడించారు. ప్రమాదాల తీవ్రత 120 మందికి పైగా మృతి. టోల్ ప్రారంభమైనప్పటి నుండి వివిధ ప్రమాదాల్లో సుమారు 120 మంది ప్రాణాలు కోల్పోయారు. 450కి పైగా ప్రమాదాలు ఈ రహదారిపై రక్షణ చర్యలు లేకపోవడం వల్ల వందలాది ప్రమాదాలు జరిగాయి. వైకల్యం సుమారు 200 మందికి పైగా తీవ్రంగా గాయపడి శాశ్వత వైకల్యానికి గురయ్యారు.రక్షణ గోడల లేమి వలన మాతేగావ్ వంతెన, దిలావర్‌పూర్ మలుపులు, సిర్గాపూర్ క్రాస్ రోడ్స్ వంటి అత్యంత ప్రమాదకర ప్రాంతాల్లో క్రాష్ బారియర్స్ లేదా హెచ్చరిక బోర్డులు లేవు.వైద్య సేవల వైఫల్యం టోల్ నిబంధనల ప్రకారం ఉండాల్సిన 24/7 హైవే అంబులెన్స్, పెట్రోలింగ్ సేవలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి. నిర్వహణ లోపం రోడ్డుపై గుంతలు పడినా, డివైడర్ల వద్ద వెలుతురు లేకపోయినా టోల్ యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తోంది. ప్రమాదాలకు కారణమవుతున్న టోల్ యాజమాన్యం మరియు సంబంధిత కాంట్రాక్ట్ సంస్థపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. రహదారిని నాలుగు వరుసల మార్గంగా మార్చి భద్రతా ప్రమాణాలు పెంచే వరకు టోల్ వసూళ్లను తక్షణమే నిలిపివేయాలి. బాధితులకు టోల్ నిధుల నుండి నష్టపరిహారం చెల్లించాలి.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న టోల్ ప్లాజాపై జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో టోల్ ప్లాజాను ముట్టడిస్తామని హెచ్చరించారు.

## ప్రజావాణి దరఖాస్తులు క్షేత్ర స్థాయిలో విచారించి తక్షణమే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ శ్యామలాదేవి**



**ఆదిలాబాద్ బ్యూరో,జనవరి 5, (ప్రజా జ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజ ల నుంచి స్వీకరించే అర్జీలను పరిశీలించి, క్షేత్రస్థాయిలో సమ స్యలను పరిష్కరించాలని అద నపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్ అధికారులను ఆదే శించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణి ద్వారా వచ్చే ప్రతి దరఖాస్తు ప్రజల స మస్యలకు ప్రతిబింబమని, వా టిని నిర్లక్ష్యం చేయకుండా శా ఖల వారీగా సమీక్షించి నిర్ణీత గడువులో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పను లు, భూభారతి సమస్యలు త దితర అంశాలకు సంబంధించి న మొత్తం 103 అర్జీలు అంది నట్లు తెలిపారు. ఆయా అర్జీల ను సంబంధిత శాఖలకు వెంట నే పంపించి, సమస్య పరిష్కా రానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూ చించారు. ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచే యాలని, సమస్యల పరిష్కా రంలో జాప్యం జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టా లని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ స లోని చాబ్రా, వివిధ శాఖల అధి కారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సోయా రైతుల పట్ల ఎమ్మెల్యే ద్వంద వైఖరి



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 5, (ప్రజా జ్యోతి):** సోయా రైతు ఎదురుకుంటున్న సమస్యను తక్షణమే పరిష్క రించాలని లేనిపక్షంలో ఆందో ళనను మరింత తీవ్రతరం చే స్తామని మాజీ మంత్రి జోగు రామన్న హెచ్చరించారు. సో యా రైతుల సమస్యలు పరి ష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ ను ముట్టడించారు. కలెక్టరేట్ ఎదుట బైఠాయించి అయనా కొద్దిసేపు ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మె ల్యే పాయల్ శంకర్ కాంగ్రెస్ తో కలిసి డ్రామాలు చేస్తూ సోయా కొనుగోళ్లపై బీజేపీ కేంద్ర వ్యవ సాయ శాఖ మంత్రిని కలిసేం దుకు వెనకాడుతున్నారని అ న్నారు. రైతుల పక్షన బి ఆర్ ఎస్ పార్టీ చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో మా ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి రైతు సమ స్యల పరిష్కారానికి ముందుం టామని మాజీ మంత్రి జోగు రా మన్న అన్నారు. సోయా కొను గోళ్లలో అధికార యంత్రం నిర్ల క్ష్యం తో పాటు ఎంపీ ఎమ్మెల్యె కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి తో రైతాంగం పూర్తిగా మోస పోతా ఉంటే జిల్లా కలెక్టర్ వేసి న కమిటీ సైతం రైతుల పక్షన మోసపూరితంగా తయారైంద ని మాజీ మంత్రి జోగు రామ న్న ఆవేదన వ్యక్తం చేశారు. సో మవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి జోగు రామన్నఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టా రు. ఈ కార్యక్రమంలో రైతులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.ర్యాలీగా తరలివచ్చి కలెక్టరేట్ ముందర బైఠాయిం చారు రైతు వ్యతిరేక విధానా లపై ఫై విధానాలతో హెూరె త్తించారు. రైతులకు న్యాయం జరిగేంతవరకు బి ఆర్ఎస్ పా ర్టీ ఆందోళన కార్యక్రమం చేప డుతూ ఉంటుందని హెచ్చరిం చారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవిని కలిసి వినతి పత్రం అందజేశారు, రై తు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశా రు. జోగు రామన్న మాట్లాడు తూ సోయా కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం తో పాటు స్థానిక ఎమ్మెల్యే పాయల శంక ర్ డ్రామాలు చేస్తున్నారన్నారు. సోయా కొనుగోలు పై ఎమ్మెల్యే పాయల్ శంకర్ కేంద్ర వ్యవసా య శాఖ మంత్రిని అఖిల ప క్షంతో కలిసి కలవాల్సి కన్నా నైతిక బాధ్యత ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 75% కొనుగోలు చేసి కేంద్రంతో 20% కొనుగోలు చేయించామ న్నారు. కేంద్రం తగ్గుముఖం పట్టిన రాష్ట్ర ప్రభుత్వం పూర్తి గా కొనుగోలు చేసిందని గుర్తు చేశారు. రైతాంగాన్ని ప్రోత్స హిస్తూ రైతుబంధు సకాలంలో వేసిన ఘనత కేసీఆర్ అని కొ నియాడారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానంతో రైతు లు పూర్తిగా మోసపోతున్నార ని. వ్యవసాయాన్ని ఖూనీ చే స్తూ కార్పొరేట్ కు మద్దతుగా ప్రభుత్వాలు పనిచేయడం సిగ్గుచేటు అన్నారు. కేంద్రం కేవ లం ఒక్క 133 కోట్ల రూపాయ లను ఖర్చుతో రైతుల ధాన్యా న్ని పూర్తిగా కొనవచ్చు, కానీ బడా కార్పొరేటర్ల బాకీలు 12 లక్షల కోట్లను ఏకకాలంలో రు ణమాఫీ కేంద్ర ప్రభుత్వం చేసిం దన్నారు. రైతులకు ఇవ్వడాని కి మాత్రం కేంద్ర రాష్ట్రాల ప్రభు త్వాలు ముందుకు రాకపోవ డం పై మండిపడ్డారు. ఉమ్మడి ఆదిలాబాద్ లో ఇప్పటివరకు 29 మంది రైతులు చనిపోగా , కేంద్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతాంగం పై కేంద్ర రాష్ట్రాలు ప్రభుత్వాలు పెడుతున్న నిబం ధనలతో రైతు కుటుంబాల్లో తీవ్ర సంక్షభం నెలకొంటుంది అన్నారు. కిసాన్ కాపాస్ య ఫ్, తడిసిన ధాన్యం, రంగుమ ర్ల ధాన్యం, యూరియా కొరత, రైతు రుణమాఫీ,లేక అనేక ఇబ్బందులు రైతులకు ఎదుర వుతున్నాయి అన్నారు. ఇకనై నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగిరాకుంటే బి ఆర్ఎస్ పార్టీ కార్యచరణ కొనసాగిస్తూనే ఉం టుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, పట్టణ అధ్యక్ష లు అజయ్, ఇజ్జగిరి నారాయ ణ, యాసం నర్సింగరావు, మెట్టు ప్రహ్లాద్, యూనిస్ అక్బాని, మారశెట్టి గోవర్ధన్ అడప తిరుపతి, బట్టు సతీష్, గణేష్ యాదవ్, దమ్మపాల్ కొండ, వాగ్మారె, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వర గా పరిష్కరించాలి

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 5, (ప్రజా జ్యోతి):** ప్రజావాణి దరఖాస్తులను త్వ రితగతిన పరిష్కరించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యు వరాజు మార్మాట్ ఆదే శించా రు. సోమవారం ప్రజావాణి కా ర్యక్రమంలో అందిన దరఖాస్తు లపై క్షత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే వి ధంగా అధికారులు సమన్వ యంతో చర్యలు తీసుకోవా ల ని, ఉట్నూర్ సమగ్ర గిరిజన అ భివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్అన్నారు. సోమవారం ఐటిడిఏ ప్రాజెక్ట్ అ ధికారి కార్యాలయం లో నిర్వ హించిన ప్రజావాణి కా ర్యక్ర మంలో వివిధ సమస్య లపై అర్జీదారుల నుండి దరఖా స్తు లు స్వీకరించారు. మంచి ర్యా ల మండలం కోటపల్లి గ్రా మా నికి చెందిన వినోద్ తనకు పట్ట మంజూరు చేయాలని కో రు తూ అర్జీ సమర్పించారు. బే లా మండల కేంద్రానికి చెందిన కనకే శివకుమార్ తనకు ల్యా ప్ ట్యాప్ అందించాలని కోరు తూ అర్జీ సమర్పించారు. జై నూర్ మండలం పానపటర్ గ్రామానికి ఆత్రం కాపీ బాయి తమకు లోన్ మంజూరు చే యాలని కోరుతూ అర్జీ సమ ర్పించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరో సా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవె న్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రజావాణిలో అంఅబశ్రీశ్రీదిన దరఖాస్తులను సంబం ధిత శాఖల సమన్వయంతో త్వరిత గతిన పరిష్కరించే చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## పెడింగ్ బిల్లులు,వేతనాలు విడుదల

**నిర్మల్, జనవరి 05 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కడెం ఎంఈవో కార్యాలయం వద్ద ఈరోజు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెనసురేష్ మాట్లాడుతూ గత 4 నెలలుగా పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనం, 7నెలల కోడిగుడ్ల బిల్లులు,మెస్ చార్జీలు,గత ప్రభుత్వంలో చేపట్టిన ఆల్పాహారం బిల్లులు తక్షణమే చెల్లించాలని, రాగిజావకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. బొమ్మె నసురేష్ మాట్లాడుతూ బిల్లులు, వేతనాలు ఇతర అనేక రకాల సమస్యలు పరిష్కరించడంలో జిల్లా విద్యాశాఖ విఫలమవుతుందని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు నెలలు తరబడి వేతనాలు రాకపోవడం తో అనేకమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయం తెలియడం లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు తక్షణమే చెల్లించాలని సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన మధ్యాహ్న భోజన కార్మికుల కు రూపాయలు 10,000 ఇస్తానన్న వేతనం వెంటనే అమలు చేయాలని ఇతర డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి రాధా, కడెం మండల అధ్యక్షురాలు సునీత, అమూర్త, మమత, శాంత,లలిత, గంగవ్వ, లింగవ్వ రజిత,స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 5, (ప్రజా జ్యోతి):** బాధిత కుటుంబానికి ఎల్లవేళ లా అందుబాటులో ఉంటామఅబశ్రీశ్రీ ని, జిల్లా పోలీసు వ్యవస్థకు కా నిస్టేబుల్ మరణం తీరని లోటు ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఈ రోజు ఉదయం ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ లో వదిలిన ని ర్వర్తిస్తున్నటువంటి 2012 బ్యాచ్ కానిస్టేబుల్ రాథోడ్ విలాస్(35) కు ఈరోజు ఉదయం ఇచ్చోడ లో మన స్వగృహం నందు గుండెపోటు రావడంతో, ఇచ్చోడ నుండి ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించే క్రమంలో హాస్పిటల్ లో పరమపదించడం జరిగిం ది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ వెంటనే తన స్వగ్రా మం సోనాల మండలం సంప త్ నాయక్ తండలో జరుగు తు న్న అంతః క్రియలలో పా ల్గొని కానిస్టేబుల్ పార్తివదేహాని కి పుష్పాంజలి ఘటించి నివా ళులర్పించారు. స్వర్గస్తులైన కానిస్టేబుల్ కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తక్షణ సహా యర్థం అంతః క్రియల ఖర్చుల కై కుటుంబ సభ్యులకు 30 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశా రు. పోలీసు వ్యవస్థకు కాని స్టేబుల్ మరణం తీరని లోటు ని, బాధిత కుటుంబ సభ్యుల కు పోలీసు వ్యవస్థ అందుబా టులో ఉంటూ అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హా మీ ఇచ్చారు. ఈ కా ర్యక్రమం లో సిఐలు డి గురు స్వామి, ఎం ప్రసాద్, ఎస్సైలు సాయ న్న, సంజయ్ కుమార్, శ్రీ సా యి, పోలీసు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గిన్నెల స త్య నారాయణ, తోటి పోలీసు మి త్రులు సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.

## ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చేయాలి

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 5, (ప్రజా జ్యోతి):** ప్రజల సమస్యలకు శాశ్వత ప రిష్కారం చూపాలని జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ఆదేశిం చారు.సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల రోజున జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ని ర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి ప్ర జలు జిల్లా ఎస్పీ ని నేరుగా కలి సి తమ సమస్యలను విన్నవిం చుకున్నారు. సమస్యలను వి న్న జిల్లా ఎస్పీ సంబంధిత పో లీసు అధికారులకు ఫోన్ ద్వా రా ఆదేశాలిచ్చి బాధితుల సమస్యల పట్ల బాధ్యతాయు తంగా వ్యవహరించాలని ప్రతి ఒక్క సమస్యను క్షణ్ణంగా పరి శీలించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఆదేశాలు ఇచ్చా రు. ఈ రోజు పోలీసు ముఖ్య కార్యాలయంలో దాదాపు 29 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవించుకు న్నారు. సమస్యలను విన్నవిం చుకున్న వారిలో భూ సమస్య లు, ఫోర్జరీ సమస్యలు, అన్నద మ్ముల కుటుంబ తగాదాలు, వి విధ కేసుల కు సంబంధించిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కి ప్రజలు నేరుగా తెలియజేశారు. సుదూర ప్రాంతాల ప్రజలు జి ల్లా ఎస్పీ గారికి సమాచారం అందించాలన్న సమస్యలను విన్నవించాలన్న మెసేజ్ యు వర్ ఎస్పీ అనే కార్యక్రమం ద్వారా ప్రారంభించబడిన 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం కానీ ఫిర్యాదులను కానీ తెలియజేయవచని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.

